

కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ సూరజ్ ధనుంజయ్ గనోరే

పీ-4 మార్గదర్శులపై ఒత్తిడి వద్దు

అధికారులను ఆదేశించిన కలెక్టర్ అరుణ్‌బాబు

నరసరావుపేట టౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పీ-4 పథకంలో బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శులపై ఒత్తిడి వద్దని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారిని మాత్రమే ఎంపిక చేయాలని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర, పీ-4 ఫౌండేషన్, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై గురువారం సచివాలయం నుంచి చీఫ్ సెక్రటరి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్గదర్శులుగా చేరాలని ఎవరిపైనా, ఎటువంటి ఒత్తిడి చేయవద్దన్నారు. అనుభవం, వనరులు, ఇతరుల అభివృద్ధికి ఉపయోగపడాలనే ఆలోచన, ఆసక్తి ఉన్న వారిని మాత్రమే మార్గదర్శులుగా గుర్తించాలన్నారు. ప్రజలు వంద శాతం సంతృప్తి చెందేలా పౌరసేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో మురళి తదితరులు పాల్గొన్నారు.

అమృత్.. మళ్లీ వాయిదా

- అమృత్ అమల్లో తీవ్ర జాప్యం
- ఏడాదిగా టెండర్ ప్రక్రియలోనే పనులు
- అమృత్ 2.0 పనుల అంచనాల్లో మార్పులు
- రూ.1092.60 కోట్ల నుంచి రూ.1,136 కోట్లకు పెరుగుదల

మున్సిపల్ పట్టణాల్లో అమృత్ అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందని ద్రాక్ష చందాన మారాయి. గత వైసీపీ ప్రభుత్వం నిలిపేసిన అమృత్ 2.0ను కూటమి ప్రభుత్వం పట్టాలెక్కిం చేందుకు ప్రయత్నిస్తున్నా పనులు ముందుకు సాగడంలేదు. అభివృద్ధి పనులు టెండర్ల దశ దాటనంటు న్నాయి. వాయిదాలకే టెండర్లు పరిమితమవుతున్నాయి. ఏడాదిగా పనులు టెండర్ ప్రక్రియలోనే ఉన్నాయి. గుంటూరు నగర పాలక సంస్థ సహా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో అమృత్ 2.0 పథకం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన మారింది. పీపీపీ తరహాలో పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా టెండర్ నిర్వహణ మళ్లీ వాయిదా పడింది. జూలై 24 నుంచి ఆగస్టు 7కు వాయిదా పడిన టెండర్లు మళ్లీ వాయిదా పడ్డాయి.


అమృత్ పథకంలో రూ.5.60 కోట్లతో అభివృద్ధి చేయనున్న నరసరావుపేట కత్తవ చెరువు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

గుంటూరు నగర పాలక సంస్థ సహా పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలోని మున్సిపాల్టీల్లో పీపీపీ తరహా విధానంలో అమృత్ 2.0 ప్రగతి పనుల టెండర్‌ను ఇటీవల ప్రజారోగ్యం, మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ పిలిచింది. నీటి పథకాల విస్తరణ, చెరువుల ఆధునికీకరణ, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల పనులకు రూ.1092.40 కోట్ల అంచనా వేసి ప్రజారోగ్యం, మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ టెండర్లు ఆహ్వానించింది. అయితే కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో జూలై 24న ముగియాల్సిన టెండర్‌ను ఆగస్టు 7 వరకు పొడిగించారు. సిమెంటు, స్టీలు, కార్మికుల కూలి మెటీరియల్ ప్రామాణిక రేట్లు(ఎస్ఓఆర్)ను (మిగతా 6లో)

చుక్కల భూములనూ.. చుట్టేశారు

- వైసీపీ పాలనలోని అక్రమాలు వెలుగులోకి
- విచారణలో 142 నకిలీ డీకే పట్టాలను గుర్తించిన అధికారులు



తంగెడలో బీడు భూములను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

దాచేపల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నిషేధిత భూములు.. వాగులు.. కుంటలు.. పోరంబోకు.. బీడు భూములు ఏవైనా కనిపిస్తే కాజేయడమే లక్ష్యంగా వైసీపీ హయాంలో అక్రమార్కులు చెలరేగిపోయిన తీరు తాజాగా వెలుగుచూస్తోంది. చుక్కల భూములను ఆన్‌లైన్ చేయడాన్ని చూసి విచారణ అధికారులే విస్తుపోతున్నారు. క్షేత్రస్థాయిలో విచారణలో నకిలీ డీకే పట్టాలతో మాయ చేసేందుకు అక్రమార్కుల ప్రయత్నాలను అధికారులు వమ్ము చేస్తున్నారు. మండలంలోని నది తీర, మాదినపాడు రిజర్వ్ ఫారెస్టు, పెదగార్లపాడులో బీడు, తక్కెళ్లపాడులో ఊర బీడు, పొందుగలలో ఎద్దుల బీడు భూములతోపాటు రాళ్ల గుట్టలు, చుక్కల భూములను కూడా వైసీపీ నేతలు ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. అప్పట్లో అధికారులు కూడా వైసీపీ నేతల సిఫార్సులకు, ఒత్తిళ్లకు తలొగ్గారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూ అక్రమాలపై విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు తంగెడ, పొందుగల, కేసానుపల్లి గ్రామ శివార్లలో అక్రమంగా వెబ్ ల్యాండ్‌లో పేర్లు నమోదు చేసుకున్న వారి వివరాలను బయటకు తీస్తున్నారు. తంగెడలో సర్వే నెంబరు 954/2బీ, 2సీ, 2డీ, 1006/6ఈలో 35 మందికి 70 ఎకరాలు, పొందుగలలో 928/2ఏ, 933/2ఏ, మరికొన్ని నెంబర్లలో 31 మందికి 64 ఎకరాలు, కేసానుపల్లిలో 785/1, 388/1లో 13 మందికి 8 ఎకరాలు ఆన్‌లైన్‌లో అక్రమంగా నమోదు చేసినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో ఆయా రైతులు చూపించినవి నకిలీ డీకే పట్టాలు, తప్పుడు డాక్యుమెంట్లని అధికారులు తేల్చారు. చుక్కల భూములు, ఆర్ఎస్ఆర్‌లో లేని సర్వే నెంబర్లు గ్రామ వెబ్‌ల్యాండ్‌లో ఎలా నమోదయ్యాయో తెలియక అధికారులు కంగుతిన్నారు.

ధరలు పెరుగుదలతో అక్రమాలు

మండల పరిధిలో పనికి రాని బీడు భూములను సిమెంట్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు పది నుంచి రూ.15 లక్షలకు కొనుగోలు చేస్తుండటంతో బీడు భూములకు కాళ్లు వచ్చాయి. తప్పుడు రికార్డులు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాలు తీసుకుని క్రయ, విక్రయాలు చేస్తున్నారు. ఆయా భూములను కొందరు బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు కూడా పొందారని అధికారుల విచారణలో తేలింది. వెబ్‌ల్యాండ్‌లో నమోదైన వారి డాక్యుమెంట్లు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. అధికారుల విచారణతో అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి.

తనిఖీలు తాయిలాలు



- బీఈడీ కళాశాలల అఫిలియేషన్‌లో అక్రమాలు
- అధ్యాపకులు, విద్యార్థులు లేకుండానే అనుమతి
- అడిగినవన్నీ సమకూరిస్తేనే తనిఖీలని వేధింపులు
- ఏఎన్‌యూ అధికారుల తీరుపై మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదులు

గుంటూరు(విద్య), జూలై 31 (ఆంధ్రజ్యోతి): భవనాలు లేవు..విద్యార్థులు ఉండరు.. బోధన చేసే అధ్యాపకులు ఉండరు.. అయినా ఆచార్య నాగార్జున వర్సిటీ పరిధిలో బీఈడీ కళాశాలలు కొనసాగుతున్నాయి. కళాశాలల అనుమతులు, గుర్తింపునకు సంబంధించి ఏటా జరిగే తనిఖీలు కేవలం తూతూమంత్రంగా జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వర్సిటీ నుంచి తనిఖీలకు వచ్చే అధికారులు, ఆచార్యులను సంతృప్తి పరిస్తే నిబంధనలు అమలు చేయకున్నా ఆ రెండేళ్లకు అనుమతులు వచ్చేస్తాయి. ఇలా వచ్చే అనుమతులతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో పలు బీఈడీ కళాశాలలు కొనసాగుతున్నాయి. బీఈడీ కళాశాలకు సంబంధించి 2025-27 విద్యా సంవత్సరానికి జూలై 30 లోపు గుర్తింపు కోసం(అఫిలియేషన్) తనిఖీలు జరపాలి. అయితే తనిఖీలు అస్తవ్యస్తంగా జరిగాయని (మిగతా 6లో)


పన్ను వసూలు చేసిన గ్రానైట్ లోడుతో ఉన్న లారీలు (ఫైల్)

గ్రానైట్ ఆదాయం.. మరో రూ.30 లక్షలు

- లారీల సీజ్.. రవాణాదారుల నుంచి వసూలు
- అధికారులపై దౌర్జన్యం చేసిన వ్యక్తి అరెస్టు.. ఐదుగురి కోసం గాలింపు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

గ్రానైట్ అక్రమ రవాణాపై వాణిజ్య పనుల శాఖ చర్యలు చేపట్టింది. వివిధ ప్రాంతాల్లో ఇటీవల అధికారుల తనిఖీల్లో పట్టుబడిన గ్రానైట్ లారీలను సీజ్ చేసి వారి నుంచి పెద్దమొత్తంలో జరిమానా వసూలు చేస్తున్నారు. తాజాగా 14 లారీల నుంచి సుమారు రూ.30 లక్షలు జరిమానా వసూలు చేసినట్లు గురువారం అధికారులు తెలిపారు. బిల్లులు లేకుండా గ్రానైట్‌ను తరలిస్తున్న లారీలను ఈ నెల 19న తంగెడ చెక్‌పోస్టు వద్ద అధికారులు సీజ్ చేసిన విషయం తెలిసిందే. లారీలను ఆపితే తొక్కిస్తామని బెదిరించిన ఆరుగురిపై అధికారులు ఫిర్యాదు చేయగా దాచేపల్లి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు. మిగతా ఐదుగురి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

రూ.84 లక్షల ఆదాయం

గ్రానైట్ అక్రమ రవాణాపై వాణిజ్య పన్నుల శాఖ దృష్టి సారించింది. దీంతో ప్రభుత్వానికి నెల రోజుల వ్యవధిలోనే 38 లారీల నుంచి రూ.84 లక్షల ఆదాయం లభించింది. జిల్లాలో గ్రానైట్ అక్రమ రవాణాను అరికడితే ప్రభుత్వానికి రూ.కోట్లలో ఆదాయం లభించడం ఖాయం.

తల్లిపాలే బిడ్డకు.. మొదటి వ్యాక్సిన్!

- నేటి నుంచి తల్లి పాల వారోత్సవాలు



నేటి నుంచి దీపం-2 ఉచిత సిలిండర్ల బుకింగ్స్ ప్రారంభం



- ఏప్రిల్ - జూలై వరకు 10.94 లక్షల మందికి సబ్సిడీ విడుదల
- రూ. 89.57 కోట్ల నగదు బ్యాంకు ఖాతాల్లో జమ

సునామీ సన్నద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్

ఓవరాల్ చాంపియన్‌గా కడప క్లస్టర్ విద్యార్థులు

- ముగిసిన నవోదయ విద్యార్థుల యోగా పోటీలు

8

గంజాయి ముఠా అరెస్టు

- తెనాలిలో 5.200 కేజీల స్వాధీనం.. 13మంది అరెస్టు

కూతురితో అసభ్యంగా ప్రవర్తించిన.. తండ్రికి పదేళ్ల జైలు

మ్యాజిక్ డ్రెయిన్లపై దృష్టి పెట్టండి

- పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ

6

ఏబీసీ కెనాల్‌కు అందని సాగర్ నీరు

- హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులతో ఆటంకం
- నీటి విడుదల వాయిదా.. ఆయకట్టు రైతుల్లో ఆందోళన

అద్దంకి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): సాగర్ జలాశయం నుంచి సాగునీటి విడుదలతో కుడి కాల్వ పరిధిలో సాగు సందడి మొదలైంది. అయితే అద్దంకి బ్రాంచ్ కెనాల్(ఏబీసీ) ఆయకట్టు రైతులు మాత్రం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. ఏబీసీపై 33వ మైలు వద్ద అద్దంకి- బల్లికురవ- సంతమాగులూరు ఆర్అండ్‌బీ రోడ్డులో బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి. ఈ పనుల కారణంగా ఏబీసీకి సాగునీటి పారుదలకు ఆటంకంగా మారింది. శిథిలమైన బ్రిడ్జి నిర్మాణానికి ఇటీవల మంత్రి గొట్టిపాటి రవికుమార్ రూ.2 కోట్లు మంజూరు చేయించారు. దీంతో పది రోజుల క్రితం నిర్మాణ పనులు ప్రారంభించి డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేశారు. అయినా ఏబీసీకి నీటి విడుదల సాధ్యం కావడంలేదు. సాగర్ నుంచి బుగ్గవాగు ద్వారా ఒంగోలు వెళ్లే మెయిన్ కెనాల్‌లో నీరు ప్రవహిస్తోంది. అయితే ఎగువన ఉన్న అద్దంకి బ్రాంచ్ కెనాల్‌కు మాత్రం నీటి విడుదల జరగలేదు. బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభ దశలో ఉండటంతో నీటి విడుదలను తాత్కాలికంగా వాయిదా వేశారు. దీంతో ఏబీసీ ఆయకట్టులోని పల్నాడు, బాపట్ల జిల్లాల రైతులు సాగు నీటి కోసం కనీసం మరో పక్షం రోజులు ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే అప్పటికి పనులు పూర్తి అవుతాయని అధికారులు చెప్తున్నా రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వర్షాలు నమ్ముకుని మెట్ట పంటలను, బోరు బావుల కింద వరి నారుమళ్లు పలువురు సాగు చేశారు. వర్షాలు సరిపడా పడకపోవడం.. ఇప్పట్లో సాగర్ నీరు అందదని తెలిసి రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువుల్లో కూడా నీరు సరిపడా లేదని, అధికారులు స్పందించి వేగవంతంగా పనులు పూర్తిచేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ఆలస్యం అయ్యే పరిస్థితుల్లో 31వ మైలు వరకు నీటి విడుదల చేసి అదనంగా వచ్చే నీటిని భవనాసి ఎస్కేప్ ఛానల్‌కు మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై ఎన్ఎస్‌పీ ఈఈ సతీష్‌ను వివరణ కోరగా ఏబీసీ పరిధిలో ప్రస్తుతం నీటి అవసరం అంతగా లేదని, 15 రోజుల్లో పనులు పూర్తి చేసి నీరు విడుదల చేస్తామన్నారు.


అద్దంకి బ్రాంచ్ కెనాల్‌పై అద్దంకి-బల్లికురవ-సంతమాగులూరు రోడ్డులో జరుగుతున్న పనులు


సాగర్ వద్ద యువత సెల్ఫీలు

కృష్ణమ్మ పరవళ్లు

- నదిలో గట్లను ఆనుకుని ప్రవాహం
- జలాశయాలకు కొనసాగుతున్న వరద
- సాగర్‌లో 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల
- ప్రకాశం బ్యారేజి నుంచి 2.51 లక్షల క్యూసెక్కులు..
- పెసర్లంక గండి నుంచి కరకట్ట వైపు వరద ప్రవాహం

2,43,829 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో

శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి గురువారం 2,82,609 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,96,742 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,273, కుడి కాల్వ ద్వారా 8604, ఎడమ కాల్వ ద్వారా 7110, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కుల చొప్పున ఔట్‌ఫ్లోగా 2,43,829 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయంలో ప్రస్తుతం 585.10 అడుగుల్లో నీరు ఉంది.

- సత్రశాలలోని టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి 14 క్రస్ట్ గేట్ల ద్వారా 2 లక్షల 32 వేల క్యూసెక్కుల నీ టిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 74.28(6.280 టీఎంసీలు) మీటర్లు అంటే 244 అడుగుల నీరు ఉంది. సాగర్ నుంచి వచ్చిన నీటిని వచ్చినట్లు విడుదల చేస్తున్నారు.
- పులిచింతలకు ఎగువ నుంచి 2,24,403 క్యూసెక్కులు వస్తుండగా 2,04,904 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.


దాచేపల్లి : రామాపురం కృష్ణానది ఒడ్డున లంగర్ వేసి నిలిపిన పడవలు

విజయపురిసౌత్, రెంటచింతల, అచ్చంపేట, దాచేపల్లి, తాడేపల్లిటౌన్, దుగ్గిరాల, కొల్లూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఉరకలెత్తుతూ వస్తోన్న కృష్ణమ్మతో జలాశయాలు నిండిపోతున్నాయి. దీంతో వచ్చిన వరదను వచ్చినట్లుగానే దిగువకు విడుదల చేస్తున్నారు. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. నాగార్జునసాగర్ దిగువ నుంచి రేపల్లెలోని తీర ప్రాంతం వరకు నదిలో నీరు గట్లను తాకుతూ ప్రవహిస్తోంది. నదీతీర గ్రామాలైన పొందుగల, రామాపురం, భట్రుపాలెం, కాట్రపాడు, తంగెడ రేవుల వద్ద ఉన్న పుష్కర ఘాట్లు నీటితో నిండిపోయాయి. ప్రమాదకర సంఘటనలకు తావు లేకుండా ఆయా శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. రాత్రి వేళ గస్తీని ఏర్పాటు చేశారు. ప్రవాహం పెరిగినా ఒడ్డున జీవనం సాగించే వారికి ఇబ్బంది లేకుండా ముందస్తుగా హెచ్చరికలు చేస్తున్నారు. పల్లెకార్లు నదిలో (మిగతా 6లో)

మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఇద్దరి ఎంపిక



పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులతో లిఫ్టర్లు కాంతాకుమారి, జ్యోతి వర్మ

మంగళగిరి సిటీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కేరళలోని కోజికోడ్‌లో శనివారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు జరుగనున్న నేషనల్ మాస్టర్స్ క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు గుంటూరు జిల్లా నుంచి ఇద్దరు మహిళా లిఫ్టర్లు ఎంపికైనట్టు పవర్ లిఫ్టింగ్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయభాస్కరరావు, షేక్ సంధాని తెలిపారు. కాంతా కుమారి మాస్టర్స్-1 క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ 76 కిలోల విభాగంలో, జ్యోతి వర్మ మాస్టర్స్-2 క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ 69 కిలోల విభాగంలో పాల్గొంటారని చెప్పారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పవర్ లిఫ్టర్లను ఏపీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మద్ది ప్రభాకర్‌రావు, అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సకల కోటేశ్వరరావు, జిల్లా వైస్‌చైర్మన్ ఆర్ఎన్ వంశీకృష్ణ, కోశాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.

కూతురితో అసభ్యంగా ప్రవర్తించిన..
తండ్రికి పదేళ్ల జైలు

నరసరావుపేట లీగల్, జూలై 31, (ఆంధ్రజ్యోతి): ఐదవ తరగతి చదువుతున్న పట్టణానికి చెందిన ఓ చిన్నారి పట్ల తండ్రే అసభ్యంగా ప్రవర్తించినట్లు నేరం రుజువు కావడంతో.. నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు న్యాయ అధికారి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం గురువారం తీర్పునిచ్చారు. వివరాల మేరకు.. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి కుటుంబ వివాదాల నేపథ్యంలో తన భార్యకు దూరంగా ఉంటున్నాడు. నిందితుడికి ముగ్గురు ఆడ పిల్లలు సంతానం. చివరి కుమార్తె తండ్రి వద్ద ఉంటోంది. 2024 సెప్టెంబర్ 7న రాత్రి 9 గంటల సమయంలో నిందితుడు మద్యం సేవించి వచ్చి.. కూతురితో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆ చిన్నారి ఇంటి పక్కన వారికి చెప్పడంతో.. వారు స్వచ్ఛంద సేవా సంస్థకు సమాచారం ఇచ్చారు. సదరు సంస్థ వారు ఐసీడీఎస్‌కు సమాచారం అందించారు. వారు రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు అవడంతో పై విధంగా కోర్టు తీర్పు ఇచ్చింది. కేసును రెండో పట్టణ సీఐ హైమారావు దర్యాప్తు చేయగా, ఏపీపీ బర్కత్ అలీ ఖాన్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

భోజనంలో బల్లి పడిన మాట నిజమే

● ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రమాదం లేదు ● డీఈవో రేణుక



మాట్లాడుతున్న డీఈవో రేణుక

తెనాలి అర్బన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ శిక్షణలో ఉన్న వారికి వడ్డించిన భోజనంలో బల్లి పడిన మాట వాస్తవమేనని కానీ, ఎవరికీ.. ఎలాంటి ప్రమాదం లేదని జిల్లా విద్యా శాఖాధికారి సి.వి రేణుక తెలిపారు. జేఎంజే మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన కేజీబీవీల్లో పని చేస్తున్న పీజీటీలకు జేఎంజే మహిళా కళాశాలలో ఆరు రోజుల రెసిడెన్షియల్ శిక్షణ సోమవారం ప్రారంభమైందన్నారు. బుధవారం రాత్రి భోజనం చేస్తున్న వారికి కూరలో బల్లి కనబడిందని, కానీ, అది కూరలో ఉడకలేదని చెప్పారు. దీని వల్ల ముందుగా భోజనం చేసిన 40 మంది ఉపాధ్యాయులలో నలుగురు ప్యానిక్ కావడం వల్ల అస్వస్థతకు లోనయ్యారని పేర్కొన్నారు. వారిని ప్రకాశం రోడ్డులోని హెల్త్ హాస్పిటల్‌లో ముందు జాగ్రత్త నిమిత్తం చేర్చామని, ఎలాంటి సమస్య లేకపోవడంతో మధ్యాహ్నం డిశ్చార్జ్ కూడా అయ్యారని డీఈఓ వెల్లడించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల భోజనం సరఫరా చేసిన వెండర్‌ను తొలగించి, మరొకరిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ శాంత మాట్లాడుతూ, శిక్షణకు వేదిక మాత్రమే ఇచ్చామని, ఉపాధ్యాయులకు అల్పాహారం, భోజనం సరఫరా తమది కాదని దీనిపై తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఉమామహేశ్వరి, అనిత, అరుణ, మేరికుమారి పాల్గొన్నారు.

గంజాయి విక్రయ ముఠా అరెస్టు

● 5.200 కేజీల గంజాయి స్వాధీనం, 13మంది అరెస్టు
● గంజాయిపై ఉక్కుపాదం, నిరంతర నిఘా
● వివరాలు వెల్లడించిన డీఎస్పీ జనార్దన్‌రావు



నిందితులను చూపున్న డీఎస్పీ జనార్దనరావు

తెనాలి రూరల్, జూలై31 (ఆంధ్రజ్యోతి): గంజాయి రహితంగా తెనాలి సబ్ డివిజన్‌ను తీర్చిదిద్దేలా నిరంతరం పోలీసుల నిఘాతో విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని డీఎస్పీ జనార్దన్‌రావు పేర్కొన్నారు. బుధవారం కొల్లిపర మండలం బొమ్మువానిపాలెం మాల డొంక దిగువన గంజాయి విక్రయం, సేవిస్తున్నారని పక్కా సమాచారంతో తెనాలి రూరల్, కొల్లిపర పోలీసులు సంయుక్తంగా చేసిన దాడుల్లో 13 మందిని అరెస్ట్ చేసి, 5,200 గ్రాముల గంజాయినీ స్వాధీనం చేసుకున్నారు. గురువారం తెనాలి రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు నిందితులను చూపుతూ డీఎస్పీ జనార్దన రావు కేసు వివరాలను వెల్లడించారు. గంజాయికి బానిసలుగా మారిన కొల్లిపరకు చెందిన మల్లోల శక్షభస్‌బాబు, మంద్రురాజ్‌కుమార్, ఆరే ఆదిత్య, అమిరే ఆనంద్‌కిషోర్, వల్లభాపురానికి చెందిన పాముల రుషిబాబు, మంగళగిరి మండలం కాజకు చెందిన కారంకి నిఖిల్‌కుమార్, అత్తోటకు చెందిన యర్రు శశికుమార్ గంజాయికి బానిసలై వైజాగ్ ఏజెన్సీలోని పాడేరు సమీపంలోని కించముండలో నివాసం ఉండే పరమేశ్వర్ వద్ద గంజాయి కొనుగోలు చేసి తీసుకు వచ్చి సేవిస్తున్నారని తెలిపారు. గంజాయిని చిన్న ప్యాకెట్లుగా తెనాలి, కొల్లిపర పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారన్నారు. వీరి వద్దకు గంజాయికి బానిసలైన కొల్లిపర గ్రామానికి చెందిన పోకూరి శ్రీను, గరిక గోపీనాథ్, మేడా ప్రవీణ్, దాసరి చేతస్, రేపల్లె పట్టణం ప్రభల వారి వీధికి చెందిన కొసరాజు రోహిత్‌నాగ్, విశాఖపట్నంకి చెందిన కొచ్చెర్ల సత్యసాయి చక్రవర్తి వారి వద్ద కొని సేవిస్తున్నట్లు చెప్పారు. పోలీసులు జరిపిన మెరుపు దాడుల్లో రూ.80వేలు విలువజేసే గంజాయి స్వాధీనం చేసుకుని, 13 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. గంజాయి సేవించేవారిలో.. ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులున్నారని తెలిపారు. విక్రయదారుల్లో కొందరు కొల్లిపర స్టేషన్లో పలు దొంగతనాలు, గంజాయి కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారని వివరించారు. గంజాయి ముఠాను చాకచక్యంగా పట్టుకున్న రూరల్ సీఐ ఉమేష్, ఎస్ఐ కోటేశ్వరరావు, ఆనంద్, ఏఎస్ఐ ప్రసాద రావు, హెడ్ కానిస్టేబుల్స్ రామకోటేశ్వరరావు, రమేష్, పోలీస్ కానిస్టేబుల్స్ చంద్రకుమార్, విజయశేఖర్, కుర్మారావు, నాగబాబు, నాగరాజు, రవి, సుబ్బారెడ్డి, లంకవరపు ప్రసాద్‌ను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమ్మ పరవళ్లు

(5వ పేజీ తరువాయి)

చేపల షికారుకు వెళ్లకుండా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సాగర్ జలాశయం నుంచి 26 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల చేస్తుండడంతో గురువారం పర్యాటకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి జలశోయగాలను వీక్షించి తరించారు. సెల్ఫీలు దిగుతూ ఉత్సాహంగా గడిపారు. ప్రాజెక్ట్ అందాలను తిలకిస్తూ సందడి చేశారు. ఎగువ నుంచి గురువారం 2 లక్షల 54వేల 128 క్యూసెక్కుల ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్లు నీటిపారుదల శాఖ జేఈ రాజేష్ తెలిపారు. రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా 60 గేట్లను 6 అడుగులు, 10 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు 2లక్షల 49వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు పశ్చిమ డెల్టా కాల్వలకు 16వేల 909 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. బ్యారేజి దిగువన నదీ పరివాహక ప్రాంత లంకల్లో నివాసితులు మత్స్యకారులు, పశుకాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

నిలకడగా ప్రవాహం..

కొల్లూరు మండలంలోని పెసర్లంక అరవింద వారధి వద్ద గంట గంటకు కృష్ణానది వరద ప్రవాహం పెరుగుతూ వచ్చింది. సాయంత్రం గండిలో నుంచి వరద ప్రవాహం కొల్లూరు నక్కపాయ వరకు గోతులను ముంచుతూ ప్రవహించింది. నదీ ప్రవాహాన్ని కొల్లూరు తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎస్ఐ అమర్‌వర్ధన్, ఆర్సీ ఏఈ విజయరాజులు పర్యవేక్షించారు. భట్టిప్రోలు మండల పరిధిలో విస్తరించి ఉన్న కృష్ణానదిలో కూడా వరద ప్రవాహం ప్రస్తుతం నిలకడగా కొనసాగుతుంది.

టెండర్.. మళ్లీ వాయిదా

(5వ పేజీ తరువాయి)

ఏటా ప్రభుత్వం జూలైలో పెంచుతుంది. అయితే అమృత్ టెండర్ సమయంలో పెంచిన ఎస్ఓఆర్ రేట్లు అందుబాటులోకి రాలేదు. పాత రేట్ల ప్రకారం టెండర్ పిలవగా కాంట్రాక్టర్లు కొత్త రేట్లు కోరుతుండటంతో 7న ముగియాల్సిన టెండర్‌ను వాయిదా వేశారు. సుమారు 4 నుంచి 5 శాతం వరకు ఎస్ఓఆర్ రేట్లను పెంచుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది. పెరిగిన రేట్ల ప్రకారం 4 శాతాన్ని ప్రామాణికంగా తీసుకుంటే పనుల వ్యయం దాదాపు రూ.43.70 కోట్లు పెరగనున్నది. ఈ ప్రకారం రూ.1092.40 కోట్ల నుంచి రూ.1,136 కోట్లకు పెరగనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఇక కాంట్రాక్టర్లదే నిర్వహణ బాధ్యత

మూడు జిల్లాల్లో అమృత్ 2.0 పథకం పనులను ఒకే ప్యాకేజి కింద పీపీపీ తరహాలో టెండర్ నిర్వహిస్తున్నారు. పనుల సమయంలో మొత్తం వ్యయంలో ప్రభుత్వం 50 శాతం సొమ్ము కాంట్రాక్టరుకు చెల్లిస్తుంది. పీపీపీ విధానంలో పదేళ్ల పాటు ఆయా పనుల నిర్వహణ బాధ్యత సంబంధిత కాంట్రాక్టర్‌దే. నిర్ణీత గడువులోపు పనులు దెబ్బతిన్నా కాంట్రాక్టరే నిర్వహించాల్సి ఉంటుంది. దీనివల్ల పనులు పూర్తి నాణ్యతతో జరుగుతాయని ఇంజనీర్లు చెబుతున్నారు. నిర్వహణ ఖర్చు కాంట్రాక్టరే భరించాల్సి ఉండటంతో పనుల్లో లోపాలు ఉండవంటున్నారు. ఇలా పూర్తి చేసిన పనికి పదేళ్లలో కాంట్రాక్టర్‌కు ప్రతి మూడు నెలలకు ఒకసారి మిగిలిన 50 శాతం నగదుకు వడ్డీతో కలిపి ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇలా 40 వాయిదాల్లో కాంట్రాక్టర్ ఖర్చు చేసిన మొత్తాన్ని చెల్లిస్తుంది. అయితే ఈ నూతన విధానంలో పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపుతారా లేదా అన్న సందేహాలు నెలకున్నాయి.

తనిఖీలు.. తాయిలాలు

(5వ పేజీ తరువాయి)

ఆరోపణలున్నాయి. వర్సిటీలోని ఓ అధికారి అండతో యథేచ్ఛగా అక్రమాలు సాగుతున్నాయని అధ్యాపకులు ఆరోపిస్తున్నారు. తాను తనిఖీలకు రావాలంటే నాటుకోడి కూర, రాగి సంగటి ఉండాలనని ఓ అధికారి పట్టుపడుతున్నట్లు కళాశాలల యాజమాన్యాలు వాపోతున్నాయి. ఆయన తనిఖీలకు వస్తే అడిగినవన్నీ సమకూర్చాల్సి వస్తుందని తెలిపారు. మార్కాపురంలో ఓ కళాశాల నిర్వాహకులను వేధించిన ఓ ఆచార్యుడి విషయం ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ పేషీకి చేరినట్లు సమాచారం. వర్సిటీలో అనేక ఆరోపణలు ఉన్న ఓ అధికారి తనిఖీల పేరుతో లక్షల వసూలు చేస్తున్నట్లు మంత్రి లోకేశ్‌కు కళాశాలల యాజమాన్యాలు ఫిర్యాదు చేశాయని తెలిసింది.

● తెనాలిలో వైసీపీ నేతగా చలామణి అయ్యే వ్యక్తికి బాపట్ల డిగ్రీ కళాశాలలో విధులు అప్పగించారు. ఇదే వైసీపీ నేతకు నరసరావుపేటలో మరో వైసీపీ నేతకు చెందిన బీఈడీ కళాశాలలో అధ్యాపకుడిగా అప్రూవల్ ఇచ్చారు. ఇలా ఒకేసారి డిగ్రీ, బీఈడీ కళాశాలల్లో లెక్చరర్‌గా ఎలా అప్రూవ్ చేస్తారని అధ్యాపకులు ప్రశ్నిస్తున్నారు.

● ఒరిజినల్ సర్టిఫికెట్లు లేకపోయినా కేవలం జిరాక్స్ కాపీలతో తెలంగాణకు చెందిన అధ్యాపకులకు ఇక్కడి కళాశాలల్లో అప్రూవల్ ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి.

● ఓ వైసీపీ నేతకు చెందిన డిగ్రీ, బీఈడీ కళాశాలలో రెండింటికి ఒకేసారి అప్రూవల్ చేయడమే కాకుండా అరవై ఏళ్లు దాటిన వారిని అధ్యాపకులుగా నియమించినట్లు సమాచారం.

రైల్వే అధికారుల మెగా రక్తదానం



రక్తదానం చేస్తున్న రైల్వే అధికారులతో డీఆర్ఎం సుధేష్ణ సేన్

గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్తు ప్రాంగణంలోని రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సహకారంతో రైల్వే అధికారులు గురువారం స్థానిక పట్టాభిపురంలోని రైల్ వికాస్ భవన్‌లో మెగా రక్తదానం చేశారు. డీఆర్ఎం సుధేష్ణ సేన్ నాయకత్వంలో మొత్తం 67 మంది రైల్వే అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ తాను చిన్నతనం నుంచి క్రమం తప్పకుండా రక్తదానం చేస్తున్నానని చెప్పారు. క్లిష్టమైన వైద్య, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే శక్తి రక్తానికే ఉందన్నారు. రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎం ఎం రమేష్‌కుమార్, సీనియర్ డీపీవో షాబాజ్ హనూర్, సీనియర్ డీఎఫ్ఎం అమూల్య బి.రాజ్, డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్ కార్తికేయ గడఖ్, డీసీఎం కమలాకర్‌బాబు, డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ విజయ కీర్తి, ఏఎస్‌సీ శైలేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఇద్దరు ఇంటర్ విద్యార్థుల అదృశ్యం

గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని తురకపాలెం రోడ్డులోని ఓ కళాశాల నుంచి ఇద్దరు ఇంటర్ విద్యార్థులు అదృశ్యమయ్యారు. ప్రకాశం జిల్లా బెల్లంకొండవారి పాలేనికి చెందిన తాడికొండ శివ చరణ్‌కుమార్ (16), ప్రకాశం జిల్లా తాళ్లూరులోని మాధవపురానికి చెందిన వంగ పాటు వీరాంజనేయులు (16) బుధవారం రాత్రి 9:30 గంటల సమయంలో హాస్టల్ నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర రావు ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మొసలి భయం



రామన్నకుంట ఒడ్డున మొసలి

మాచవరం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామ సమీపంలో ఉన్న రామన్నకుంటలో మొసలి సంచారం చేస్తోంది. దీంతో స్థానికులు భయ భ్రాంతులకు గురవుతున్నారు. గతంలో కూడా ఈ కుంటలో మొసలి బయటకు వచ్చి పొలాల్లో తిరుగు తుండటంతో స్థానిక రైతులు సంబంధిత అధికా రులకు సమాచారం ఇచ్చారు. వారు దానిని పట్టుకొనేందుకు బోన్లు కూడా ఏర్పాటు చేశారు. ఐతే అది చిక్కకుండా.. కుంటలోనే సంచారం చేస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు కుంట నిండింది. మొసలి గురువారం ఉదయం కుంట ఒడ్డు మీద ఉండటాన్ని స్థానికులు గమనించి.. అధికారులకు సమాచారం చేరవేశారు. మొసలిని సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు.

వరికపూడిశల ప్రకాశం, పల్నాడుకు వరం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజలకు వరికపూడిశల ప్రాజెక్టు ఒక వరం అని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అటవీ శాఖకు రూ.14.81 కోట్లు ఇచ్చి వరికపూడిశల ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్లడం ఎంతో సంతోషకరమన్నారు. వరికపూడిశల ప్రాజెక్టు ద్వారా పల్నాడు జిల్లా మచర్ల, వినుకొండ, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో 1,00, 114 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. నిధులు జమ కావడం, అటవీశాఖ నుంచి అడ్డంకి తొలగిపోవడంతో తొలి, రెండవ దశల నిర్మాణలకు అవకాశం ఏర్పడిందన్నారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చొరవ చూపడంతో నిధుల సమస్య పరిష్కారమైందని పేర్కొన్నారు. ఏడు దశాబ్దాల తమ కలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెరవేర్చటంతో అటు ప్రకాశం, ఇటు పల్నాడు జిల్లా రైతులు సంతోష పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

నరసరావుపేటలో రామ్‌రాజ్ షోరూం



రామ్‌రాజ్ షోరూంను ప్రారంభిస్తున్న ప్రముఖులు

నరసరావుపేట, జూలై 31 (ఆంధ్రజ్యోతి): వస్త్ర రంగంలో ప్రసిద్ధి చెందిన రామ్‌రాజ్ కాటన్ సంస్థ నరసరావుపేటలోని అరుండల్ పేటలో కొత్త షోరూం ఏర్పాటు చేసింది. ఈ షోరూంను గురువారం ఉదయం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు లాంచనంగా ప్రారంభించారు. వినుకొండ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ కడియాల లక్ష్మీ గొట్టిపాటి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఏపీ రెడ్డి జేఏసీ పొలిమేర వెంకటరెడ్డి తొలి కొనుగోలు చేశారు. రామ్‌రాజ్ కాటన్ చైర్మన్ కేఆర్ నాగరాజన్ అతిథులను స్వాగతించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. రామ్‌రాజ్ కాటన్ అన్ని ఉత్పత్తులు మృదువైన కాటన్ ఫ్యాబ్రిక్స్‌తో తయారు చేయబడ్డాయన్నారు. వీటిని వస్త్ర రంగంలో నిపుణులు రూపొందించి విక్రయిస్తారన్నారు. ధోతీలు, చొక్కాలు, బనియన్లు దక్షిణ భారతదేశంలోనే కాకుండా ఉత్తర భారతదేశంలోనూ అందుబాటులో ఉన్నాయని వివరించారు.

పరారీలో వ్యాపారులు? ఆందోళనలో రుణదాతలు

నరసరావుపేట లీగల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఒకే కుటుంబంలోని వ్యాపారులు పరారీలో ఉన్నట్లు విస్తృత ప్రచారం జరగుతోంది. ఆ ఇద్దరి మొబైల్స్ స్విచ్ ఆఫ్ అని మెసెజ్ వస్తుందని రుణదాతలు చెబుతున్నారు. సదరు వ్యక్తులు రెండు రోజుల నుంచి వారు పట్టణంలో లేరని, రూ.60 కోట్ల నుంచి రూ.70 కోట్ల వరకు పలువురి వద్ద రుణాలు తీసుకున్నారని చెబుతున్నారు. పట్టణంలో వీరు ప్రముఖ కంపెనీ ద్విచక్ర వహనాల వ్యాపారం నిర్వహించారు. పట్టణంలోనే ఒక ప్రముఖ నగల వ్యాపారి కోర్టులో క్రెడిటర్ ఐపీ దాఖలు చేయడంతో ఈ వ్యవహారం వెలుగుచూసింది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.75 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	116, 124, 135
చికెన్ విత్ స్కిన్(కిలో)	220.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	230.00

42,014 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 39,238 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 42,014 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,042 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9600	12500
334	9500	13100	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	10000	13300	334	9500	12600
273	10000	12800	నెంబరు. 5	10000	13400
341	10000	14000	273	---	---
4884	---	----	341	10000	14300
సూపర్ 10	---	----	4884	10000	12700
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14200	తేజ	10000	13800
షార్క్-1	-----	---	బ్యాడిగి	10000	12200
బ్యాడిగి	10000	12600	దేవనూరు డీలక్స్	10000	12600
దేవనూరు డీలక్స్	10000	12500	తాలుకాయలు	4500	7000

దోమల నివారణకు..
2 లక్షల గంబూసియా చేప పిల్లలు



గంబుసియా చేప పిల్లలు వదులుతున్న డిఎంహెచ్ఓ రవి

నరసరావుపేట లీగల్, జూలై 31, (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి ఆధ్వర్యంలో పొన్నూరు మండలం నిడుబ్రోలు మత్స్య క్షేత్రం నుంచి తెచ్చిన 2 లక్షల గంబూసియా చేప పిల్లలను జిల్లాలోని అన్ని సబ్ యూనిట్లకు అందజేశారు. ఈ సందర్భంగా గురువారం నరసరావుపేటలోని వల్లభ చెరువు లో గంబూసియా చేప పిల్లలను డీఎంహెచ్ఓ రవి స్వయంగా వదిలారు. ఈ దోమలు ఒకసారి 100 నుంచి 150 వరకు గుడ్లు పెడతాయని, అవి లార్వా దశ ప్యూపా దశ నుంచి దోమగా మారటానికి 7 నుంచి పది రోజులు పడతాయని తెలిపారు. ఈ గంబూసియా చేపలు దోమల లార్వాలను ఆహారంగా తీసుకుంటాయని, తద్వారా దోమల ఉత్పత్తిని తగ్గిస్తాయని ఆరోగ్యశాఖాధికారి వివరించారు. ఈ చేప పిల్లలను బావుల్లో, చెరువులలో నీరు ఎక్కువ కాలం నిల్వ ఉండే ప్రదేశాల్లో వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సబ్ యూనిట్ అధికారుల ద్వారా పంపిణీ చేసి నీళ్లలో వదిలారు. సబ్ యూనిట్ అధికారి కుంచాల శ్రీనివాసరావు ఏఎంఓ వెంకటేశ్వర్లు సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్‌ల క్రమబద్ధీకరణకు అవకాశం

పిడుగురాళ్ల, జూలై 31(ఆంధ్రజ్యోతి): మున్సిపాల్టీ పరిధిలో ఈ ఏడాది జూన్ 30 లోపు వేసిన అనధికార లేఅవుట్‌లకు అపరాధరుసుం, 14 శాతం ఓపెన్ స్పేస్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులు తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 26 నుండి 90 రోజులలోపు 10 శాతం అపరాద రుసుం చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనధికార లేఅవుట్‌ల నిర్వాహకులు, స్థల యజమానులు ప్లాట్ల వివరాలను తెలియజేసే ప్లాన్‌ను మున్సిపల్ కార్యాలయానికి అందజేయాలన్నారు. గతంలో క్రమబద్ధీకరించబడిన ప్లాన్, లేఅవుట్ వివరాలను కూడా కార్యాలయంలో అందజేయాలని కమిషనర్ తెలిపారు. ఈ ఏడాది అక్టోబరు 25 లోపు దరఖాస్తు చేసుకోకుండా క్రమబద్ధీకరణకు నోచుకోని అనధికార లేఅవుట్‌లకు భవిష్యత్‌లో ఏ విధమైన భవన నిర్మాణ అనుమతులు ఇవ్వబోమని, అమ్మకం, కొనుగోలుకు వీలులేకుండా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిషేధిత భూముల జాబితాలో చేర్చబడతాయని కమిషనర్ వివరించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు

బాగా చదువుకోవాలి

● జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు

రాజుపాలెం, జూలై 31(ఆంధ్రజ్యోతి): విద్యార్థులందరూ మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కె.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రాజుపాలెంలో బీసీ బాలుర వసతి గృహన్ని ఆయన సందర్శించారు. వసతిగృహన్ని పరిశీలించి వార్డెన్‌కు పలు సూచనలు చేశారు. 9, 10వ తరగతుల విద్యార్థులను రాత్రి సమయంలో పక్కనే ఉన్న జడ్పీ హైస్కూల్లోని రెండు గదులలో నిద్రించేలా చూడాలని చెప్పారు. అనంతరం హైస్కూల్లో చదువుతున్న బీసీ హస్టల్ విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట సత్తెనపల్లి అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి శారదరాణి, వార్డెన్లు కిరణ్, రవి తదితరులు ఉన్నారు.

2న పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

సత్తెనపల్లి రూరల్, జూలై 31(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆగస్టు 2వ తేదీ నల్లబర్లి పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభిస్తారని మార్కెట్ యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి తెలిపారు. గురువారం యార్డు ఆవరణలో ఉన్న గోదామును వేర్‌హౌస్ మేనేజర్ ఎస్ అనురాధ పరిశీలించారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్ళు జరుగుతాయని, రైతులు తాము తెచ్చిన పొగాకును ఆన్‌లైన్‌లో నమోదు చేసి కొనుగోలు తేదీని రైతులకు ఫోన్‌ద్వారా సమాచారం అందిస్తారన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, గుడిపూడి పీఏసీఎస్ చైర్మన్ గద్దె అప్పారావు పాల్గొన్నారు.

విద్యార్థినులకు మెరిట్ అవార్డ్స్

మాచర్ల రూరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో గతేడాది ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు గురువారం బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ మెరిట్ అవార్డ్స్ అందించారు. రూ.18వేల స్కాలర్‌షిప్‌లను అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాటి భాస్కర్‌బాబు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్లు జూపల్లి గంగాధర్‌బాబు, వనమా సుబ్బారావు, ఆయేషా సుల్తానా, రమీజున్, ఇన్‌చార్జి హెచ్‌ఎం మల్లికార్జునరావు, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నప్రసాదం పంపిణీ

కారంపూడి, జూలై 31(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాంధీ బొమ్మసెంటర్లో ఉన్న శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద శుక్రవారం అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు శ్రీవాసవీ అన్నప్రసాద కమిటి కన్వీనర్ బి.రామారావు తెలిపారు.

వైసీపీకి లింగారెడ్డి రాజీనామా

దాచేపల్లి, జూలై 31(ఆంధ్రజ్యోతి): వైసీపీ నేత, మాదినపాడు గ్రామ మాజీ సర్పంచ్, దాచేపల్లి సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ బత్తుల లింగారెడ్డి వైసీపీ క్రియాశీలక సభ్యత్వానికి, సాధారణ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అనారోగ్య కారణాలతో పార్టీని వీడుతున్నట్లు చెప్పారు. తన రాజీనామా పత్రాన్ని పార్టీ అధ్యక్షుడిగా పంపినట్లు ఆయన తెలిపారు.

కేశానుపల్లిలో పాఠశాల స్థలం పరిశీలన

దాచేపల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేశానుపల్లిలో నూతన ఉన్నత పాఠశాల నిర్మాణానికి తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ గురువారం స్థలం పరిశీలించారు. కూటమి నేతలు నెల్లూరి రామకోటయ్య, ఇతర గ్రామ పెద్దలు కలిసి గ్రామంలోని కస్తూర్బా పాఠశాల సమీపంలో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం పాఠశాల భవనాల సంఖ్య తక్కువై విద్యార్థుల సంఖ్య పెరగడంతో ప్రభుత్వం నూతన తరగతి గదులు మంజూరుచేసింది. త్వరలోనే స్థలాన్ని మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వెల్లడించారు. కార్యక్రమంలో నెల్లూరి రామకోటయ్య, కోట సాయన్న, కోటయ్య, బొల్లా కృష్ణారావు, షేక్ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో అన్నదానం

దుర్గి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): దుర్గిలో ఉన్న శ్రీసాయిబాబా మందిరంలో గురువారం అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పలుచూరి సుబ్బారావు, దేవ నిఖిల్, బూసి మన్నెమ్మ, ఆత్మకూరి రాఘవమ్మ, చిలకల మహేష్, బచ్చు కృష్ణమూర్తి, పలుచూరి సుబ్బారావు, చీదెళ్ల రత్తయ్య, పలుచూరి అన్నపూర్ణ, నగేష్, శ్రీపతి నాగేశ్వరరావు, పల్లె వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానం

ముప్పాళ్ళ, జూలై 31(ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని తహసీల్దార్ నగేష్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిబ్బంది రక్తాన్ని సేకరించారు. శిబిరంలో 18మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు, వైస్ చైర్మన్ శ్రీనివాసగుప్త, డాక్టర్ సృజన, వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.



విద్యార్థులకు మొక్కల విశిష్టతను వివరిస్తున్న పర్యావరణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కొమెర అంకారావు

ఐదుకోట్ల మొక్కల ఉద్యమంలో భాగస్వాములు కండి

● రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ సలహాదారు అంకారావు

పిడుగురాళ్ల, దాచేపల్లి, జూలై 31(ఆంధ్రజ్యోతి): మొక్కల పెంపకం ఆవశ్యకతను తెలియజేసేలా ఆగస్టు 2న ఐదుకోట్ల మొక్కల పెంపకం ఉద్యమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పర్యావరణ రాష్ట్రప్రభుత్వ సలహాదారు కొమెర అంకారావు తెలిపారు. గురువారం పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు, బ్రాహ్మణపల్లి, దాచేపల్లి మండలంలోని పెదగార్లపాడు జడ్పీ హైస్కూల్‌లో మొక్కలపై అవగాహన కార్యక్రమం అంకారావు నిర్వహించారు. ప్రస్తుతం ఎక్కడికక్కడ చెట్లను నరికివేయడాన్ని మానుకోవాలని, చెట్ల పెంపకంపై అవగాహన మరొకరికి కల్పించడంతో పాటు ప్రతివ్యక్తి ఒక మొక్కనాటేలా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై వుందన్నారు. విద్యార్థులు పాఠశాల దశ నుండే మొక్కల పెంపకాన్ని అలవాటు చేసుకోవడంతో పాటు ఏఏ మొక్కలు ఎందుకు ఉపయోగపడతాయో కూడా తెలుసుకోవాల్సిన అవసరం వుందన్నారు. కూటమి ప్రభుత్వంలో మొక్కల పెంపకం పర్యావరణానికి అధికప్రాధాన్యత ఇస్తోందన్నారు. వారంలో రెండు లేక మూడు పాఠశాలలను సందర్శించి పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు ప్రణాళికతో ముందుకు పోతున్నానని, ఆగస్టు 2న నల్లమల అటవీ ప్రాంతంలో 15 కిలో మీటర్ల వాక్ రన్ నిర్వహిస్తూ మొక్కలు నాటేందుకు విత్తన బాల్స్‌ను చల్లనున్నామని అంకారావు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తంగెడ మేజరుకు సాగునీరు విడుదల

దాచేపల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): తంగెడ మేజరుకు 400 క్యూసెక్కుల నీటిని అధికారులు, డీసీ చైర్మన్‌లు గురువారం విడుదల చేశారు. తంగెడ మేజరు, ఆకురాజుపల్లి మేజరు పరిధిలో 52వేల ఎకరాలు సాగులో ఉన్నాయి. వీరికి పత్తి పంటకు, మిరప నారు సాగుకు నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో డీఈ ఆదినారాయణ, పగడాల భాస్కరరావు, తురక వీరాస్వామి, బండి శ్రీను, కొడవలి సర్వేశ్వరరావు, నారాయణ, బడిగుంతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆకురాజుపల్లె మేజర్‌కు..

పిడుగురాళ్ల, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆకురాజుపల్లె, తంగెడ మేజర్ల పరిధిలో సాగునీరు, మంచినీటి అవసరాలకు గురువారం సాగునీటి సంఘం అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు, పగడాల భాస్కరరావులు నీటిని విడుదల చేశారు. రైతుల నారుమడుల పెంపకానికి, చెరువులను నింపేందుకు విడుదల చేసిన నీటిని ఉపయోగించుకోవాలని డీఈ ఆదినారాయణ తెలిపారు. కార్యక్రమంలో పిడుగురాళ్ల సొసైటీ అధ్యక్షుడు వడ్డవల్లి సర్వేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ తురకా వీరస్వామి, మాచవరం మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, యడ్లపల్లి నారాయణ, నెక్కంటి శ్రీను, ఉప్పాళ సాంబయ్య, కొరముట్ల ఆంజనేయులు, నందిపాటి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



దాచేపల్లి: సాగునీరు విడుదల చేస్తూ పూజలు చేస్తున్న డీసీ చైర్మన్‌లు, అధికారులు

ఆక్రమణలు తొలగించాలి

● మున్సిపల్ సమావేశంలో చైర్మన్ మదార్‌సాహెబ్

మాచర్లటౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న రామాటాకీస్‌లైన్, మాయాబజారులలో రోడ్డుకిరువైపులా ఆక్రమణలు తొలగించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్ అన్నారు. గురువారం పట్టణంలోని పురపాలక సంఘం కౌన్సిల్ హాలులో జరిగిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. రామాటాకీస్‌లైన్‌లో హాస్పిటల్స్‌కు ఎమర్జెన్సీ సమయంలో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ వీధిలో ఆటో కూడా వెళ్లే పరిస్థితి లేదన్నారు. మాయాబజారులో ఎన్ని షాపులు ఉన్నాయి.. ఎవరెవరూ నిర్వహిస్తున్నారో పూర్తి సమాచారం సేకరించి ఆక్రమణలు తొలగించాలని అధికారులకు సూచించారు. అలాగే కూరగాయల మార్కెట్ వద్ద రాత్రి 9 నుంచి ఉదయం 11 గంటల వరకు రహదారిపై వాహనాలను ఇష్టానుసారంగా నిలుపుతున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 21వ వార్డు కౌన్సిలర్ ముదిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలో ఆవులు, కుక్కల బెడద అధికంగా ఉందని, చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడుతూ 17వ వార్డులో పిచ్చికుక్క స్వైర విహారం చేస్తోందని, చర్యలు తీసుకోవాలన్నారు. 29వ వార్డు కౌన్సిలర్ షేక్ సుభాని మాట్లాడుతూ పట్టణంలో అక్రమ లేఅవుట్లు అధికమయ్యాయని, చర్యలు తీసుకోవాలని కోరారు. అజెండాలో పొందుపరిచిన 44 అంశాలకు 43 ఆమోదం పొందాయి. సమావేశంలో కౌన్సిలర్లు పోలా శ్రీనివాసరావు, కొమెర రమణ, చవ్వా అనిత, బత్తిన హైమావతి, జగన్నాథం శివయ్య, షేక్ తహినాయత్ బేగం, రామగాని రమణ, గెల్లిపోగు జగన్‌మోహన్‌రావు, కలివెల జ్యోతి, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ మదార్‌సాహెబ్, కౌన్సిలర్ సుభానిసాహెబ్

బెల్లంకొండలో వాహనాల తనిఖీ

బెల్లంకొండ, జూలై 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని క్రాస్ రోడ్డు వద్ద ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. లైసెన్స్ లేకుండా వాహనాలను ఆపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం అధిక లోడుతో వెళ్తున్న వాహనాలను ఆపి అపరాధ రుసుం వసూలు చేశారు. తనిఖీల్లో సిబ్బంది ఎల్ వెంకటేశ్వరరావు, రాజేష్, మల్లి, పూర్ణచంద్రరరావు తదితరులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బెల్లంకొండ, జూలై 31(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి దిగువకు నీరు విడుదల చేయటంతో పులిచింతల ప్రాజెక్టు పరిధిలోని అటవీప్రాంతంలో నివాసం ఉంటున్న ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం యమ్మాజీగూడెంలోని ముంపుబాధితులు సురక్షితప్రాంతాలకు తరలివెళ్ళేలా చర్యలుచేపట్టాలని సిబ్బందికి సూచించారు.

కందిపాడులో సుపరిపాలనలో తొలి అడుగు..

బెల్లంకొండ, జూలై 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని కందిపాడులో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్లమేకల లక్ష్మీనారాయణ గడపగడపకు తిరుగుతూ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సర పాలనలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండి పల్లెకొండ, వెంకట నరసయ్య, శ్రీహరిరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వమిత్వ స్కీమ్‌పై ఒకరోజు శిక్షణ

అమరావతి, జూలై 31(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన స్వమిత్వ సర్వేపై మండల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. కార్యక్రమాన్ని మండల సర్వేయర్ భాగ్యలక్ష్మి నిర్వహించగా పంచాయతీ విస్తరణాధికారి కె.పద్మజ పాల్గొన్నారు. అనంతరం సర్వే సిబ్బంది ఇంజనీరింగ్ సిబ్బందికి ప్రయోగాత్మకంగా సర్వే చేసే విధానం తెలియజేశారు.

తుల్జా భవానీ ఆలయంలో పూజలు

అచ్చంపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని పుట్లగూడెం అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజనుల ఆరాధ్య దైవం తుల్జా భవానీ ఆలయ ప్రాంగణం వద్ద ఉన్న శివలింగానికి స్థానిక గిరిజన నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని గుర్తు తెలియని వ్యక్తులు గతంలో ధ్వంసం చేయగా ఆలయాన్ని పునరుద్ధరించేందుకు గిరిజన నాయకులు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో ప్రాంగణం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తాడువాయి బాలునాయక్, కోటేశ్వరరావు నాయక్, బాలా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

181 మందికి నూతన పింఛన్‌లు మంజూరు

అచ్చంపేట మండలంలో 8,841 పింఛన్‌లు ఉండగా నూతనంగా 181 మందికి పింఛన్‌లు మంజూరైనట్టు ఎంపీడీవో కే శ్రీనివాసరావు తెలిపారు. ఈ నూతన పింఛన్‌లు శుక్రవారం ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు.

గంబూసియా చేపల విడుదల



బావిలో గంబూసియా చేపలను వదులుతున్న మలేరియా అధికారులు

మాచర్ల రూరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంభంపాడు గ్రామంలో గురువారం మలేరియా యూనిట్ అధికారి లక్ష్మయ్య ఆధ్వర్యాన దోమల నివారణకు చెరువులు, కుంటలు, బావుల్లో గంబూసియా చేపలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ గంబూసియా చేపలు దోమల లార్వాను తినేస్తాయని, దీని ద్వారా దోమలను నియంత్రించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మురళి, ఏఎన్‌ఎం నూర్జహాన్, సిబ్బంది పాల్గొన్నారు.

● క్రోసూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): దోమలను నివారించటానికి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గంబూసియా చేపలను ప్రయోగించే కార్యక్రమాన్ని చేపట్టారు. పాడుబడ్డ బావులు, మురుగుకుంటలు, బ్యాక్టీరియా, దోమలు ఉత్పత్తి అయ్యే ఇతర ప్రదేశాల్లో ఈ చేపలను ఉంచితే దోమలను అవి తిని వేస్తాయని, తద్వారా దోమలను నివారించవచ్చునని మండల ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యామ్‌సన్ తెలిపారు. మండలంలోని పీసపాడు, ఎర్రబాలెం, అనంతవరం, విప్పర్ల, క్రోసూరు గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రహ్లద్, ప్రేమరాజు, ఆశా కార్యకర్తలు, పలువురు ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



క్రోసూరు: పీసపాడులోని బావుల్లో గంబూసియా చేపలు వదులుతున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

పెన్షన్ పంపిణీకి సహకరించాలి

దుర్గి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఆగస్టు 1వ తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నూతనంగా విధుల్లోచేరిన సచివాలయ ఉద్యోగులకు డ్వాక్రా, వీవోఏలు సహకరించాలని ఎంపీడీవో సత్యప్రసాద్ కోరారు. దుర్గిలోని వెలుగు కార్యాలయంలో సీసీ, వీవోఏల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏపీఎం రంగారెడ్డి పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

సత్తెనపల్లి జూలై 31(ఆంధ్రజ్యోతి): టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణ కౌన్సిలర్‌ల పట్ల ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదని అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్‌లు గురువారం చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్నారు. 31వ వార్డు టీడీపీ కౌన్సిలర్ తురక మేరిగ్రేస్‌పై టీపీఓ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. మేరిగ్రేస్ మాట్లాడుతూ టీపీఓ పబ్లిక్ సర్వెంట్ అనే విషయాన్ని మర్చిపోయి వ్యవహరిస్తున్నారన్నారు. కొంతమంది ప్లానింగ్ సెక్రటరీలు టీపీఓ వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తున్నా మామూళ్ళ మత్తులో టీపీఓ పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై కమిషనర్ ఆనందకుమార్ మాట్లాడుతూ ఈసారికి క్షమించాలంటూ మేరిగ్రేస్‌ను కోరారు. 11వ వార్డు కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్ మాట్లాడుతూ పట్టణంలోని నర్సరావుపేట బస్‌పాయింటు వద్ద ఆక్రమణలను తొలగించాలన్నారు. త్వరలోనే వాటిని తొలగిస్తామని టీపీఓ చెప్పారు. టీపీఓ పనితీరుపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేయాలని కౌన్సిలర్‌లు నిర్ణయించుకున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం మొత్తం అవినీతిమయంగా మారిందన్నారు. సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్‌లు వివిధ అంశాలపై చర్చించారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అదానీ స్మార్ట్ మీటర్లతో ప్రజలపై అధిక భారం

క్రోసూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అదానీ స్మార్ట్ మీటర్లు బిగించటం శోచనీయమని పలువురు ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. గురువారం క్రోసూరులోని ఆమంచి విజ్ఞానకేంద్రంలో స్మార్ట్ మీటర్ల బిగింపునకు నిరసనగా రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జీ రవిబాబు మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధిక మొత్తం చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకోవటం ప్రజలను మోసం చేయటమేనన్నారు. స్మార్ట్‌మీటర్లను ప్రజలంతా వ్యతిరేకించాలని కోరారు. సమావేశంలో కౌలు రైతు సంఘం నాయకులు తిమ్మిశెట్టి హనుమంతరావు, పలు ప్రజా సంఘాల నాయకులు రావెళ్ళ వెంకటేశ్వర్లు, ఆవుల ఆంజనేయులు, పోతుగంటి నాగేశ్వరరావు, నందిగం దాసు, కంచేటి పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

టీడీపీ యువ నాయకుడు వాసిరెడ్డి రాజేష్ మృతి

● ఎమ్మెల్యే సంతాపం

క్రోసూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని అందుకూరు గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకుడు వాసిరెడ్డి రాజేష్(30) మృతికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్య కారణాలతో పూణేలో మరణించిన రాజేష్ మృతదేహాన్ని స్వగ్రామం అందుకూరు తీసుకువచ్చారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు రాజేష్ తండ్రి వెంకటరావును ఎమ్మెల్యే ప్రవీణ్ ఫోన్ ద్వారా పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మండల అధ్యక్షుడు మొగల్ జాన్, గుడిపాడు బాషా, తాళ్ళూరి వాసు, టీడీపీ నాయకులు చావా మురళీ, దుద్దుల యోహాన్, రాయపాటి పూర్ణ, గాదె సూరయ్య తదితరులు రాజేష్ మృతదేహానికి నివాళులర్పించారు.

పెట్టుబడులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రవీణ్

పెదకూరపాడు, జూలై 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందు కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధృఢ సంకల్పంతో కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే ప్రవీణ్ అన్నారు. గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు సింగపూర్ పర్యటన రాష్ట్రానికి పెట్టుబడులతోపాటు అమరావతి రాజధాని అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో విశ్వసనీయత, పారదర్శకత ఉండటం వల్లే ప్రపంచస్థాయి కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయన్నారు. అతివేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు సీఎం కృషి అభినందనీయమన్నారు.

నేడు స్పౌజ్ పింఛన్లు పంపిణీ

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్లటౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మాచర్ల నియోజకవర్గ వ్యాప్తంగా 716 స్పౌజ్ పింఛన్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్పౌజ్ పథకానికి అర్హులైన వారిని గుర్తించి నివేదిక ప్రభుత్వానికి పంపగా ఆగస్టు 1వ తేదీ నుంచి పింఛన్ నగదు అందించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న గౌతమ్‌రెడ్డి

మాచర్లను ప్రథమస్థానంలో నిలపాలి

● టీడీపీ యువనేత గౌతమ్‌రెడ్డి

మాచర్లటౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గాన్ని ప్రథమస్థానంలో నిలపాలని టీడీపీ యువనేత జూలకంటి గౌతమ్‌రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహణలో రాష్ట్రస్థాయిలో మాచర్ల నియోజకవర్గం 5వ ర్యాంకును సాధించిన సందర్భంగా గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ అధిష్టానం ఎటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినా విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శ్రేణులు సంసిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, చైర్మన్ మదార్‌సాహెబ్, మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

మాచర్ల రూరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 3వ వార్డులో నివాసముంటున్న టీడీపీ కార్యకర్త పందిపోటు బాలమద్దయ్య అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ యువనేత జూలకంటి గౌతమ్‌రెడ్డి, మద్దయ్య గృహానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. మట్టిఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థికసాయం అందించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, శివ, బండ్ల శ్రీనివాసరావు, సురేష్, దానం బాబు తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల ఎంఈఓ-1గా సుధారాణి బాధ్యతల స్వీకారం

ముప్పాళ్ళ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ముప్పాళ్ళ మండల ఎంఈఓ-1గా పోలినేని సుధారాణి గురువారం బాధ్యతలు స్వీ కరించారు. ఆమె సంతమాగులూరు హైస్కూల్ హెచ్‌ఎంగా పనిచేస్తూ ప్ర మోషన్‌పై ముప్పాళ్ళకు వచ్చారు.

అమరావతి ఎంఈఓగా ప్రసాద్



అమరావతి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): అమరావతి ఎంఈవో-1గా గుంటూరు ఎస్‌పీకేహెచ్ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కేఎస్‌ఎన్ ప్రసాద్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డీఈవో ఉత్తర్వులు జారీచేశారు. గురువారం ప్రసాద్ అమరావతి ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు.



తల్లిపాలే బిడ్డకు..
మొదటి వ్యాక్సిన్!

● నేటి నుంచి తల్లి పాల వారోత్సవాలు ● బిడ్డకు తొలి పోషణను తల్లికి గుర్తుచేయడమే ముఖ్య ఉద్దేశం

సత్తెనపల్లి/గుంటూరు మెడికల్ జూలై 31(ఆంధ్రజ్యోతి): అవగాహన రాహిత్యం వల్ల చాలా మంది తల్లులు.. తల్లి పాల ప్రాముఖ్యతను గుర్తించ లేక పోతున్నారు. దీనికి కుటుంబ సభ్యుల సహకారం, డాక్టర్ల సలహాలు, నర్సింగ్ కేర్ అవసరం. గర్భధారణ, ప్రసవ సమయంలో ఎదురయ్యే సమస్యలకు గురికాకుండా.. జాగ్రత్తలు తీసుకోవడంతో బ్రెస్ట్ ఫీడింగ్‌పై అపోహలను దూరం చేయడమే తల్లిపాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశం. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించాలని.. ప్రభుత్వం ఏటా ఆగస్టు మొదటి వారం 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తోంది. డబ్ల్యూహెచ్‌వో అంచనాల ప్రకారం ఆరు నెలల వరకు బిడ్డకు తల్లి పాలు ఇవ్వాలి. వీలైతే రెండు సంవత్సరాల వరకు పాలు ఇవ్వడం వల్ల ఆనందకరమైన అనుభూతి తల్లి బిడ్డల మధ్య పెరిగి.. సెక్యూరిటీ ఫీలింగ్ కలుగుతుంది. తల్లి పాలలో బిడ్డ ఎదుగుదలకు అవసరమైన తేలికపాటి జీర్ణమయ్యే పోషకాల నుంచి వారి శారీరక, మానసిక అవసరాలకు తగినట్టుగా మారుతూ ఉంటుంది. బిడ్డకు అవసరమైన తొలి పోషణ, రక్షణకు తల్లి బాధ్యతను గుర్తుచేయడమే తల్లి పాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశం.

ఏటా 12లక్షల మంది పిల్లల మరణం

ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచంలో వివిధ జబ్బుల బారిన పడి ఏటా 12 లక్షల మంది శిశువులు మరణిస్తున్నారు. పిల్లలకు తల్లిపాలు లభించక పోవడమే ఈ మరణాలకు ప్రధాన కారణమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. దేశంలో 1992లో శిశు ఆహార చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఇది 1993 ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. శిశు ఆహార నియంత్రణ చట్టం అమల్లోకి వచ్చిన ఆగస్టు ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు దేశవ్యాప్తంగా తల్లిపాల ప్రోత్సాహక వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది వరల్డ్ ఎలయన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ నెట్‌వర్క్ (వాబా) "తల్లిపాలు ఇవ్వడానికి ప్రాధాన్యత ఇవ్వండి.. స్థిరమైన మద్దతు వ్యవస్థలను సృష్టించండి." అనే నినాదం ఇచ్చింది.

చాలామంది తల్లులు తమ పిల్లలకు సరిపడా పాలు ఇవ్వలేక పోతున్నామని మదనపడుతుంటారు. కారణం అనారోగ్య సమస్యలు, ఒత్తిడి, ప్రసవం తరువాత అలసి పోవడం, నీరసంతో ఎక్కువగా నిద్రపోవడం, సరైన ఆహారం తీసుకోక పోవడం, పత్యం ఉండటం పలు కారణాలు. మాత్రలు, మందులు వాడటం కంటే ఆరోగ్యకరమైన సమతుల ఆహారం తీసుకోవడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా పడతాయి. శిశువుకు తల్లి పాలు మాత్రమే ఇవ్వడాన్ని ఐబీఎస్ ఫీడింగ్ అంటారు. దీంతో రొమ్ము, అండాశయ క్యాన్సర్, మధుమేహం, గుండె, రక్తనాళాల వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. శిశువు ప్రతి రెండు, మూడు గంటలకు పాలు తాగుతుందని పేర్కొంటున్నారు.

శిశు మైత్రి ఆసుపత్రులు

దేశంలో తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించేందుకు 1991లో దేశంలో బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా (బీపీఎన్ఐ) అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పడింది. తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఈ సంస్థ పది మార్గదర్శకాలను రూపొందించింది. ఈ సూత్రాలను విజయవంతంగా అమలు చేసే ఆసుపత్రులకు శిశు మైత్రి ఆసుపత్రులు (బేబీ ఫ్రెండ్లీ హాస్పిటల్స్)గా గుర్తింపు ఇస్తారు.

పోషకాలు అందిస్తాయి



తల్లి పాలు శిశువుకు అవసరమైన పోషకాలను అందించడమే కాకుండా వారి పెరుగుదలకు, అభివృద్ధికి కీలకం. తల్లి పాలల్లో లాక్టోజ్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. నార్మల్ డెలివరీ అయిన అరగంట లోపు, సీజేరియన్ అయిన నాలుగు గంటలలోపు వీలైనంత త్వరగా బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం ప్రారంభించాలి. చాలా మందిలో బిడ్డ పుట్టిన వెంటనే కొన్ని చుక్కల నుంచి పది మిల్లీ లీటర్ల పసుపు పచ్చని ముర్రు పాలు పడతాయి. వీటిలో శిశువుకు కావాల్సిన ఇమ్యూనిటీని పెంపొందించే యాంటీబాడీస్ ఉంటాయి.

- డాక్టర్ బి.అరుణ, గైనకాలజిస్టు, ఏరియా వైద్యశాల, సత్తెనపల్లి

వారం రోజులు పట్టవచ్చు



తల్లి బిడ్డకు పాలు ఇచ్చే ప్రక్రియలో ఒకటి నుంచి ఏడు రోజులు పట్ట వచ్చు. దీనికి కంగారు పడాల్సిన అవసరం లేదు. ప్రసవానికి మూడు నెలల ముందే శిశువుకు ఏ విధంగా ఎన్నిసార్లు ఎలా పాలు పట్టాలి, ఎన్ని సార్లు మల, మూత్ర విసర్జన చేస్తారు? పిల్లలు ఎక్కువ సేపు నిద్రపోవడం, ఎలా తాగాలో శిశువుకు తెలియక పోవడం అనే అంశాలపై కౌన్సెలింగ్ తీసుకోవడం అన్ని విధాలా మంచిది. బ్రెస్ట్ ఫీడింగ్ టెక్నిక్స్ ఓర్పు, నేర్పుతో తెలుసుకోవడం చాలా అవసరం.

- డాక్టర్ లక్ష్మణరావు, చిన్న పిల్లల వైద్యులు, ఏరియా వైద్యశాల, సత్తెనపల్లి

తల్లిపాలే బిడ్డకు మొదటి వ్యాక్సిన్



తల్లి పాల వారోత్సవాలను నిర్వహిస్తున్నాం. పిల్లల భవిష్యత్ ఆశాజనకంగా ఉండాలంటే తల్లి పాలు తాపించడం, చాలా ముఖ్యం. ఈ వారం రోజులు అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది తల్లి పాల ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో అవగాహన కల్పిస్తారు. తల్లిపాలు శిశువుల పెరుగుదలకు, అభివృద్ధికి కీలకం. తల్లిపాలను రక్షించడం అనేది ఉమ్మడి బాధ్యత. పుట్టిన బిడ్డకు తల్లి పాలే మొదటి వ్యాక్సిన్.

- ఎం.ఉమాదేవి, ఐసీడీఎస్ పీడీ, పల్నాడు జిల్లా

నేటి నుంచి దీపం-2
ఉచిత సిలిండర్ల బుకింగ్స్ ప్రారంభం

● ఏప్రిల్ - జూలై వరకు 10.94 లక్షల మందికి సబ్సిడీ విడుదల
● రూ. 89.57 కోట్ల నగదు బ్యాంకు ఖాతాల్లో జమ



గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): దీపం-2 వంట గ్యాస్ ఉచిత రీఫిల్ సిలిండర్ మూడో విడత బుకింగ్స్ శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా గతేడాది దీపావళి పండగ నుంచి ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఏడాదికి మూడు వంట గ్యాస్ రీఫిల్ సిలిండర్ల చార్జీలను ప్రభుత్వం సబ్సిడీ కింద జమ చేస్తుంది. ఇప్పటికే రెండు విడతల సబ్సిడీ అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ అయ్యాయి. రెండో విడతలో కొంత ఆలస్యమైనప్పటికీ అర్హుల్లో కొద్దిమందికి మినహా అందరికి సబ్సిడీ నగదు జమ జరిగింది. దీంతో నేటి నుంచి మూడో విడత లబ్ధి పొందేందుకు లబ్ధిదారులు రీఫిల్ సిలిండర్ల బుకింగ్‌లకు సిద్ధమయ్యారు.

● గుంటూరు జిల్లాలో ఏప్రిల్ మొదలుకొని జూలై నెలాఖరు వరకు 3,95,775 రీఫిల్ సిలిండర్ల డెలివరీలు లబ్ధిదారులకు జరిగాయి. ఇందులో 3,78,562 మందికి సబ్సిడీ నగదు కింద రూ. 32,20,51,966 విడుదల చేసింది. బ్యాంకు ఖాతాలు సవ్యంగా ఉన్న 3,78,161 మందికి రూ. 32,17,08,233 నగదు జమ జరిగింది.

● పల్నాడు జిల్లాలో 4,08,835 రీఫిల్ సిలిండర్ల డెలివరీలు జరిగాయి. ఇందులో 3,91,853 మందికి రూ. 33,49,93,519 నగదుని ప్రభుత్వం విడుదల చేసింది. కాగా 3,91,306 మందికి రూ. 33,45,24,857 నగదు జమ చేశారు.

● బాపట్ల జిల్లాలో 2,90,137 రీఫిల్ సిలిండర్లను గ్యాస్ కంపెనీలు డెలివరీ చేశాయి. ఇందులో 2,80,328 మందికి రూ.23,88,87,256 నగదుని ప్రభుత్వం విడుదల చేసింది. అన్ని సవ్యంగా ఉన్న 2,79,803 మందికి రూ. 23,84,36,666 నగదు జమ చేయడం పూర్తి అయింది.

సిలిండర్ ధర పెరిగినా..

కేంద్ర ప్రభుత్వం గత నాలుగు నెలల వ్యవధిలో వంట గ్యాస్ రీఫిల్ సిలిండర్ ధరని పెంచింది. దీంతో రూ. 827.50 నుంచి రూ. 877.50లకు సిలిండర్ ధర పెరిగింది. ఇలా రీఫిల్ సిలిండర్ ధర పెరగడం వల్ల ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా రూ. 5.47 కోట్ల భారం ప్రభుత్వంపై పడింది. అయినప్పటికీ ఎలాంటి కోతలు పెట్టకుండా ప్రతి ఒక్కరికి ఆ నగదుని ప్రభుత్వం జమ చేయడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కాగా నేటికీ కొంతమంది తమ బ్యాంకు ఖాతాలను ఎన్‌పీసీఐకి సరిగా లింకు చేయించుకోలేదు. అలాంటి లబ్ధిదారులకు నగదు జమ కావడం లేదు. ఆయా బ్యాంకులకు వెళ్లి లబ్ధిదారులు ఎన్‌పీసీఐకి లింకు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ముగ్గురు దొంగలు..మహా ముదుర్లు


నిందితులతో వెస్ట్ డీఎస్పీ అరవింద్, సీఐ గంగా వెంకటేశ్వర్లు, సిబ్బంది

గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని గృహాల్లో దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పట్టాభిపురం పోలీసులు అరెస్టు చేశారు. నల్లచెరువు 9వ లైన్‌లో ఉంటున్న ముప్పాళ్ళ మండలం మాదల గ్రామానికి చెందిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకీ, అతని అన్న తమ్మిశెట్టి మణికంఠ, నల్గొండ జిల్లా పెద్ద అడిచర్లపల్లి మండలం రంగారెడ్డిగూడేనికి చెందిన ఊరడి జనార్దన్ అలియాస్ జానీ అనే ముగ్గురు స్నేహితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.25 లక్షల విలువైన రెండు కార్లు, ఆటో, టీవీ, 104 అమెరికా డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో వెస్ట్ డీఎస్పీ అరవింద్, సీఐ గంగా వెంకటేశ్వర్లు నిందితులను మీడియా ఎదుట హాజరపరిచి, వివరాలు వెల్లడించారు. డీఎస్పీ వివరాల మేరకు.. ముగ్గురు దొంగలు బృందంగా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. అనకాపల్లి రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసులో అక్కడి పోలీసులు ఈ ముగ్గురుని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. నిందితులు జూన్ 23న అనకాపల్లి సబ్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. ఆ మరుసటి రోజు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, అన్న మణికంఠ, జనార్దన్, ఉప్పాల సురేష్ అనే నలుగురు కలిసి పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణ నగర్ నాలుగో లైన్‌లోని బాలాజీ ప్రొడక్ట్స్ కార్యాలయంలో చోరీకి పాల్పడ్డారు. లక్ష రూపాయల నగదు, 104 అమెరికా డాలర్లు దొంగిలించారు. ఈ నెల 12న నగరంలోని అమరావతి రోడ్డులో గల నగరాలులో ఓ ట్రావెల్స్ వద్దకు వెళ్లి.. ట్రయల్ రన్ పేరుతో కారుని తీసుకుని ఉడాయించారు. ఈ నెల 18న బాపట్ల జిల్లా ఈపూరుపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఇంటిలో చోరీ చేసి టీవీ, రోల్డ్ గోల్డ్ గాజులు అపహరించుకుపోయారు. పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసులో ఎస్సై టి.సుబ్బారావు, ఏఎస్సై ఎం.ఆంతోని, హెడ్ కానిస్టేబుల్ కె.కోటేశ్వరరావు, కానిస్టేబుల్ వై.మాణిక్యరావు ముందస్తు సమాచారం మేరకు బుధవారం వై జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఆటోలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా.. తమ దొంగతనాలను వెల్లడించారు. నిందితులను అరెస్టు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

సునామీ సన్నద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్


వర్చువల్‌గా మాక్ ఎక్సర్‌సైజ్‌ను పర్యవేక్షిస్తున్న అధికారులు

తాడేపల్లి (కుంచనపల్లి), జూలై 31 (ఆంధ్రజ్యోతి): జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ), ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్‌ఫర్మేషన్ సర్వీసెస్ (ఐఎన్‌సీవోఐఎస్), ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీ ఎంఏ) సంయుక్త ఆధ్వర్యంలో సునామీ సన్నద్ధతపై గురువారం మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. 12 కోస్తా జిల్లాల్లోని ప్రభావిత మండల, గ్రామ స్థాయి అధికారులతో గురువారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయం నుంచి ఈ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్ ఎన్‌డీఎంఏ సెక్రటరీ, సభ్యులు, ఇన్‌కోయిస్ అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్ మాట్లాడుతూ సునామీ తుపాను పట్ల అధికారులు సంసిద్ధంగా ఉండాలని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఈస్ట్ కోస్ట్ రాష్ట్రాలలో సునామీ సన్నద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించిందన్నారు. ఎస్‌వోపీ అమలు చేయడం అందుబాటులోని వనరులు, సౌకర్యాలు, సాంకేతికతను ముందుగానే తెలుసుకోవడం ద్వారా ప్రమాద స్థాయి తగ్గించుకోవచ్చన్నారు. సునామీ సంభవించినప్పుడు సమర్థంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి అధికారులకు ఈ డ్రిల్ ఉపయోగ పడుతుందన్నారు. సునామీ, తుపానుల సమయంలో ఆహారం, నీరు పునరావాసం, వైద్యం వంటి ప్రాథమిక అవసరాలు ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు వివరించారు. సేఫ్ రూట్ మ్యాపు, పవర్ బ్యాకప్ వంటి సదుపాయాలు సునామీ ప్రణాళికలను వివరించగా, మిగతా రాష్ట్రాలు దీన్ని అమలు చేయాలని ఎన్‌డీఎంఏ సెక్రటరీ సూచించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా ఇన్‌కోయిస్ సునామీ హెచ్చరికలు జారీ చేసిందని.. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జిల్లా అధికారులకు సునామీ హెచ్చరికలు జారీ చేసే విధానం మండల స్థాయి అధికారులకు సమాచారం చేరవేయడం ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసు, ఫైర్, ప్రభుత్వ లైన్ డిపార్టుమెంట్ అధికారులు పాల్గొన్నారు.

పీ4 నీడ్ అసెస్‌మెంట్ సర్వేలో..
అంతా తికమక

● ఏవి పడితే అవి టిక్కులు కొడుతున్న సచివాలయాల సెక్రెటరీలు
● ఆర్థికంగా సహకరించేందుకు ముందుకు రాని దాతలు
● వాళ్లకు ఏవేవో చెప్పి మార్గదర్శులుగా మ్యాపింగ్

గుంటూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజుల నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోన్న పీ4 నీడ్ అసెస్‌మెంట్ సర్వే అంతా గజిబిజి గందరగోళంగా మారింది. ఇందుకోసం ప్రభుత్వం పంపిన ప్రొఫార్మాతో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి బంగారు కుటుంబాలు, మార్గదర్శులను సర్వే చేస్తున్నారు. హౌస్‌హోల్డ్ నంబరు ఆధారంగా ఈ సర్వే చేపడుతున్నారు. కుటుంబ వార్షికాదాయం, ఆస్తులు ఏమున్నాయో చెప్పమంటున్నారు. అలానే సూపర్ సిక్స్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్‌టీఆర్ భరోస పింఛన్, దీపం(మూడు ఉచిత గ్యాస్‌సిలిండర్లు సంవత్సరానికి), తల్లికి వందనంలో లబ్ధి పొందుతున్నట్లు అయితే వాటిని వివరిస్తున్నారు. ఇక ఆ తర్వాత అసలు సర్వే చేపడుతున్నారు. భవిష్యత్తులో మీ ఆదాయం పెరగడానికి అత్యవసరంగా కావాల్సింది ఏంటని చాంతాండంత జాబితాను చదువుతున్నారు. ఉత్తమ ఉద్యోగ అవకాశాలు రక్షణ కోరుకొంటున్నారా, చిన్న వ్యాపారాల విస్తరణని ఆశిస్తున్నారా, కంప్యూటర్, మార్కెటింగ్, బిజినెస్‌లో వృత్తి నైపుణ్యం అవసరమా, ఉన్నత చదువులకు ఆర్థిక సాయం కోరుకొంటున్నారా, స్కాలర్‌షిప్‌లు రావాలని ఆశిస్తున్నారా అని ప్రశ్నిలు సంధిస్తున్నారు. వ్యవసాయ ఆదాయంలో పెరుగుదల కోసం ఎవరైనా ఊతమివ్వాలని కోరుకొంటున్నారా, వ్యాపారాలకు రుణ సదుపాయం కోరుతున్నారా, వ్యక్తిగత/కుటుంబానికి వైద్య సదుపాయం ఆశిస్తున్నారా, క్రీడలు వంటి వాటిల్లో శిక్షణ కావాలా అని చెబుతూ ఏదో ఒకటి ఎంపిక చేసుకోవాలంటున్నారు. అలానే భవిష్యత్తులో ఆదాయం పెంచుకోవడానికి రెండో ముఖ్యమైన అవసరం ఏమి ఉండాలని కోరుతున్నారని ప్రశ్నిస్తూ అందుకు పైన పేర్కొన్న వాటిల్లోనే ఏదో ఒకటి చెప్పాలంటున్నారు. ఆ తర్వాత ఏడాదిలో ఏది అత్యవసరంగా కోరుకొంటున్నారో చెప్పాలని, అలానే ఐదు నుంచి పదేళ్లలో ఇంకా ఎలాంటి సాయం కోరుకొంటున్నారో స్పందించాలని కోరుతున్నారు. అనంతరం మార్గదర్శుల వద్దకు వెళుతున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారుల వద్దకు వెళ్లి పీ4 గురించి వివరిస్తూ బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే చాలామంది ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మీరు ఆర్థిక సాయం ఇవ్వాల్సిన అవసరం లేదని, తాము చెప్పేవాటిల్లో సహకరిస్తే చాలని చెప్పి ఒప్పించి మార్గదర్శులుగా మ్యాపింగ్ చేస్తున్నారు. కాగా, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో దాదాపుగా మూడు లక్షల మందికి పైగానే బంగారు కుటుంబాలను జిల్లా అధికార వర్గాలు ఎంపిక చేశాయి. ఇంతమందిని దత్తత తీసుకోవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. ఇందుకోసం వివిధ వర్గాలతో కలెక్టర్లు చర్చలు జరుపుతున్నారు. మార్గదర్శులుగా మ్యాపింగ్ కావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే తొలి ఏడాది స్వల్ప లక్ష్యాలను పెట్టుకొని అందులో లోటుపాట్లను సవరించుకొని ముందుకెళితేనే ఎంతో కొంత ఫలితం ఉంటుందని, అలా కాకుండా కేవలం గణాంకాల కోసం పీ4 కొనసాగిస్తే మాత్రం ఆశించిన ఫలితాలు రావడం కష్టమవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మ్యాజిక్ డ్రెయిన్స్‌పై దృష్టిపెట్టండి


శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కమిషనర్ కృష్ణ తేజకు స్థానికుల స్వాగతం

● కొలకలూరు పారిశుధ్యానికి ప్రత్యేక చర్యలు
● పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ

తెనాలి రూరల్, జూలై 31(ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామాన్ని స్వచ్ఛత వైపు నడిపిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణంలో ప్రజలు జీవించేలా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ తెలిపారు. గుంటూరు జిల్లా కొలకలూరు గ్రామంలో గురువారం అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. గ్రామంలో పారిశుధ్యంపై రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం మెగా డ్రైవ్ చేపట్టారు. గ్రామంలోని పారిశుధ్యం అధ్వానంగా ఉండటాన్ని స్థానికుల నుంచి తెలుసుకున్న మంత్రి.. శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ గ్రామంలో అధికారులతో కలిసి పర్యటించారు. బీసీ కాలనీలో డ్రెయిన్ల దుస్థితిని చూసి, అధికారులకు తగు సూచనలు చేశారు. కాలనీలో మ్యాజిక్ డ్రెయిన్లు(భూమిలో నీరు ఇంకిపోయేలా) నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. తొలుత 200 నుంచి 300 మీటర్ల వరకూ మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటు చేసి నీరు ఇంకుతున్న విధానాన్ని గమనించాలని సూచించారు. ఇది విజయవంతమైతే గ్రామంలో ఈ విధానం ఏర్పాటుకు.. నిధులు అంచనా వేయాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో.. గ్రామ జనాభా, ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్ను వంటివాటిని తనిఖీ చేశారు. గ్రామంలో వందలాది దుకాణాలుండగా కొన్నింటికే ట్రేడ్ లెసెన్స్‌లు విధించడాన్ని గుర్తించారు. పూర్తి స్థాయిలో వ్యాపారులు లైసెన్సులు తీసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, నూతన గృహాలకు వారం రోజుల్లోగా పన్ను వసూలు చేయాలని డిప్యూటీ ఎంపీడీవో వైవీడీ ప్రసాద్‌ను ఆదేశించారు. గ్రామంలో తడిచెత్త, పొడి చెత్త వేరుచేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. స్వర్ణ పంచాయతీగా గ్రామాన్ని తీర్చిదిద్దడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని.. అతి స్వల్పకాలంలోనే డ్రెయిన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు కమిషనర్ కృష్ణ తేజ పేర్కొన్నారు. ఈజీఎస్ (ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీన్) డైరెక్టర్ షణ్ముఖం, అడిషనల్ కమిషనర్ శివప్రసాద్, డీపీవో నాగ సాయికుమార్, డ్వామా పీడీ శంకర్, గ్రామ సర్పంచ్ చొప్పర ప్రీతి, ఎంపీడీవో అత్తోట దీప్తి, మంత్రి మనోహర్ కార్యాలయ అధికారులు ఏసురత్నం, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

చిలకలూరిపేట, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నాడు-నేడు పేరుతో గత పాలకులు విద్యా రంగాన్ని భ్రష్టుపట్టిస్తే, రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలపాలన్న సత్సంకల్పంతో మంత్రి లోకేశ్ విద్యా శాఖ బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్‌వీఎస్‌సీవీఎస్ హైస్కూల్‌లో రూ.50 లక్షల ఎంపీ నిధులతో మూడు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజతో కలిసి శంకుస్థాపన చేశారు. రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ ఇందు కోసం ఎంపీ నిధులను కేటాయించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను ప్రత్తిపాటి, కృష్ణతేజ పరిశీలించి ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్ష కార్యదర్శులు తేళ్ల సుబ్బారావు, మైలవరపు శివానందకుమార్, బేతంచర్ల కోటేశ్వరరావు, తేలప్రోలు వీరయ్య చౌదరి, టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఓవరాల్ చాంపియన్స్ 'కడప క్లస్టర్'

●ముగిసిన దక్షిణ భారత నవోదయ విద్యార్థుల యోగా పోటీలు



ఓవరాల్ చాంపియన్‌షిప్ పొందిన కడప క్లస్టర్ విద్యార్థులు

చిలకలూరిపేట, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మూడు రోజులపాటు చిలకలూరిపేట మండలం జవహర్ నవోదయ విద్యాలయలో నిర్వహించిన దక్షిణ భారత దేశ స్థాయి విద్యార్థుల యోగా పోటీలు గురువారం ముగిసాయి. కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన 77 నవోదయ విద్యాలయాల విద్యార్థులు 278 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. వివిధ విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీల్లో కడప క్లస్టర్ నవోదయ విద్యార్థులు ఓవరాల్ విన్నర్స్ చాంపియన్‌షిప్ గెలుపొందగా.. కృష్ణా క్లస్టర్ విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. వివిధ క్లస్టర్ల నుంచి నవోదయ జాతీయ యోగా పోటీలకు ఎంపికై 21 మంది విద్యార్థులు, 21 మంది విద్యార్థినులను మెడల్స్, సర్టిఫికెట్లతో సత్కరించారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా ముఖ్య వైద్యాధికారి డాక్టర్ బి.రవి పాల్గొని, మాట్లాడుతూ యోగా ఇప్పుడు దేశ విదేశాలలో ఎంతో మందిని ఆకర్షిస్తోందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి ఉత్తమ సాధనం యోగా అని చెప్పారు. విద్యాలయ ప్రిన్సిపాల్ నల్లూరి నరసింహారావు జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. కాగా ఆగస్టు 28, 29, 30 తేదీల్లో నవోదయ విద్యార్థుల జాతీయ స్థాయి యోగా పోటీలు కూడా మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయాలోనే నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ నరసింహారావు తెలిపారు.


రన్నర్స్ గా నిలిచిన కృష్ణా క్లస్టర్ విద్యార్థులు

కార్మికులకు పెన్షన్ పునరుద్ధరణపై హర్షం

● మంత్రి, ఎమ్మెల్యే, సీఆర్డీఏ కమిషనర్‌కు ధన్యవాదాలు


మందడంలో స్వీట్లు పంపిణీ చేసుకుంటున్న పారిశుధ్య కార్మికులు, సీఐటీయూ నాయకులు

తుళ్లూరు, జులై 31(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం రాజధాని అమరావతి జీవన భృతి పెన్షన్ రూ. 5 వేలను పారిశుధ్య కార్మికులకు రద్దు చేసింది. కూటమి ప్రభుత్వం జీవో నంబరు 121 ద్వారా పెన్షన్ అమలు చేస్తున్నట్లు ఆర్డర్ ఇచ్చింది. ఆగస్టు 1న పింఛన్ డబ్బులను నేరుగా అందజేయనుంది. ఈ మేరకు గురువారం కార్మికులు స్వీట్లు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. స్థానిక శాసన సభ్యులు తెనాలి శ్రావణ్, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుకు సీఐటీయూ నాయకుడు ఎం.రవి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఐక్యంగా పోరాడి పెన్షన్ అమలు చేయించుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు, అంగన్ వాడీ సిబ్బందికి కూడా పెన్షన్ అమలు చేయడం హర్షణీయమన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు, పారిశుధ్య కార్మికులకు, అంగన్ వాడీలకు, ఆశా వర్కర్లకు అమరావతి జీవన భృతి పెన్షన్ ఎత్తి వేసి దారుణంగా వ్యవహరించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆలకించుకొని పెన్షన్ పునరుద్ధరించడం.. ఆనందదాయకమన్నారు. అయితే కొంత మంది పేర్లు సాంకేతిక కారణాలు రీత్యా అర్హత లిస్ట్‌లో లేవని, దీనిపై అధికారులు దృష్టి పెట్టి అటువంటి వారికి వెంటనే పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు నెలకు రూ. 12 వేలు కాకుండా మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న విధంగా జీవో నంబరు 36 ప్రకారం రూ. 21 వేలు జీతం అమలు చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 7 నెలల పెండింగ్ పెన్షన్ కూడా అమలు చేయాలని విన్నవించారు.

పల్నాడు వార్తలు

● నరసరావుపేట ● వినుకొండ ● చిలకలూరిపేట

నేటి నుంచి కేవీలో తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు 2025

నాదెండ్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఇర్లపాడు కేంద్రీయ విద్యాలయంలో ఆగస్టు 1 నుంచి 4వ తేదీ వరకు హైదరాబాద్ జిల్లా కేవీఎస్ భారత్ స్కౌంట్స్ అండ్ గైడ్స్ బ్యానర్ కింద తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు - 2025ను నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ నీరజ్ కుమార్ శ్రీ వాస్తవ గురువారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 35 కేంద్రీయ విద్యాలయాల నుంచి స్కౌంట్స్, గైడ్స్ కోసం ఈ శిబిరం నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యతను, విలువలను అంకిత భావాన్ని పరిరక్షించేందుకు ఒక ముఖ్యమైన వేదికగా ఉపయోగపడుతుందని ఆయన వివరించారు.

నూజెండ్ల ఎంఈవోగా సత్యనారాయణ బాధ్యతల స్వీకారం


సత్యనారాయణ

నూజెండ్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నూజెండ్ల మండల విద్యాశాఖ అధికారిగా కే సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇంగ్లీషు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సత్యనారాయణను ఎంఈవోగా ప్రభుత్వం నియమించటంతో నూజెండ్లలో బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్‌లు పెరిగేలా, గుణాత్మకమైన విద్య అందేలా చూస్తానన్నారు. ఈ సందర్భంగా రెండో ఎంఈవో రవిచంద్ర, మండలంలోని ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది నూతన ఎంఈవోకు అభినందనలు తెలిపారు.

కొండవీడు ఈఎన్‌టీ వైద్యశాలలో బెలూన్ శస్త్రచికిత్స

నరసరావుపేట లీగల్, జూలై 31, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొండవీడు ఈఎన్‌టీ వైద్యశాలలో బెలూన్తో ముక్కు ఆపరేషన్ నిర్వహించినట్లు వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి గురువారం తెలిపారు. జిల్లాలో తమ వైద్యశాలలోనే మొట్ట మొదటిగా ఈ శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆయన తెలిపారు. చిన్నపిల్లల్లో వచ్చే ఇన్ఫెక్షన్లకు ఈ శస్త్ర చికిత్స సత్ఫలితాలు ఇస్తుందన్నారు.

ఘనంగా పునీత లయోలా ఇగ్నేషియస్ పండుగ

వినుకొండ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల లయోలా పాఠశాల నందు పునీత లయోలా ఇగ్నేషియస్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ఆంటోని ప్రసాద్ ఇగ్నేషియస్ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలశౌరితో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు

వినుకొండ టౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని విఠంరాజుపల్లి, బ్రాహ్మణపల్లి, ఏనుగుపాలెం మిల్లుల్లో గురువారం తహసీల్దార్ సురేష్ తనిఖీలు నిర్వహించారు. మిల్లుల్లో బియ్యం శాంపిల్స్ సేకరించి విచారణ నిమిత్తం ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీఎస్ డీటీ మురళి, ఆర్ఐ శ్రీహరి పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యాపీఠం అడ్మిషన్లను పెంచాలి

● రాష్ట్ర కోఆర్డినేటర్ రవీంద్రనాథ్

శావల్యాపురం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా స్థానిక జడ్పీ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఓపెన్ స్కూల్‌పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి అడ్మిషన్‌ల సంఖ్యను పెంచాలని ఏపీ సార్వత్రిక విద్యాపీఠం రాష్ట్ర కో ఆర్డినేటర్ రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. జడ్పీ పాఠశాలను ఆయన జిల్లా కో ఆర్డినేటర్ హంస్సేన్‌తో కలసి గురువారం సందర్శించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో కలసి పోస్టర్లను ఆవిష్కరించారు. రవీంద్రనాథ్ మాట్లాడుతూ వివిధ కారణాలతో చదువు ఆపేసి తిరిగి చదువుకోవాలనేవారికి ప్రభుత్వం సార్వత్రిక విద్యాపీఠం ద్వారా సదావకాశాన్ని కల్పిస్తుందని, 14ఏళ్ళు నిండినవారు నేరుగా పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివేందుకు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. అడ్మిషన్ ఫీజు రూ.2వేలు చెల్లించి ఓపెన్ స్కూల్‌లో చేరవచ్చని, వారికి ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు కూడా ఉచితంగా అందిస్తుందన్నారు. హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు సుభాష్‌చంద్రారెడ్డి, ఆదాంఖాన్, శ్రీనివాసరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మద్యం కేసులో ఒకరు బైండోవర్

ఈపూరు, జులై 31 (ఆంధ్రజ్యోతి): ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఈపూరుకు చెందిన వ్యక్తిపై మద్యం కేసులో తహసీల్దారు వద్ద బైండోవర్ చేసినట్లు గురువారం సీఐ డీ వెంకటేశ్వర్లు చెప్పారు. స్టేషన్ పరిధిలోని రొంపిచర్ల మండలం మునమాక, అన్నవరం, విప్పర్లపల్లి, వీరవట్నం గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు జరిపినట్లు తెలిపారు.

కే-రిడ్జి స్కూల్‌లో ఎన్నికల నిర్వహణ

నరసరావుపేట టౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కే-రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికల నిర్వహణ గురువారం జరిగింది. విద్యార్థులకు ప్రజాస్వామ్య ఎన్నికలపై పూర్తి అవగాహన పెరుగుతుందని చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడానికి ఎన్నికలు తోడ్పడతాయన్నారు. ఈ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా టీ విజయరాజు, అసిస్టెంట్ ఎలక్షన్ కమిషనర్‌గా హేమలత బాధ్యతలు నిర్వర్తించారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ప్రిన్సిపాల్ బర్నబాస్, క్యాంపస్ ఇన్‌చార్జి కోట బాపూజీ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అధ్వానంగా చిలకలూరిపేట - గణపవరం రోడ్డు



గోతులమయంగా మారిన చిలకలూరిపేట, గణపవరం రోడ్డు

● పది నెలలకే గుంతలమయం
● ఇక్కట్లు పడుతున్న వాహన చోదకులు

నాదెండ్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి): గణపవరం నుంచి శివ ప్రియ నగర్ మీదుగా చిలకలూరిపేటకు వెళ్ళే రోడ్డు అధ్వానంగా మారింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ రహదారికి మరమ్మతులు చేసింది. రహదారులు, భవనాల శాఖ పర్యవేక్షణలో లక్షల వ్యయంతో మరమ్మతులు చేయగా మళ్ళీ పది నెలలకే ఆ రోడ్డు గుంతలమయంగా మారింది. నాదెండ్ల మండలంలోని పలు గ్రామాల వారు ద్విచక్ర వాహనాలపై ఈ రోడ్డు గుండానే చిలకలూరిపేటకు వెళ్తుంటారు. గుంతలమయంగా మారిన రహదారి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వినుకొండలో తాగునీటి పథకంను పూర్తిచేస్తాం

చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు


ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ జీవీ

వినుకొండ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): రూ.210 కోట్లతో వినుకొండ పట్టణానికి తాగునీటి పథకాన్ని పూర్తిచేసి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని 20వ వార్డు కుమ్మరి బజారులో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమానికి చీఫ్‌విప్ జీవీ ముఖ్యఅతిథిగా హాజరై స్వయంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గురించి వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాలన గురించి వైసీపీ నేతలకు మైండ్ బ్లాక్ అయి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రౌడీయిజం, గూండాయిజం, నాశిరకం మద్యం, గుట్కా, డ్రగ్ ఆంధ్రగా మార్చి అరాచకాలు సృష్టించి ఏపీ బ్రాండ్‌ను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చి మూడు నెలలకు సర్వనాశనమైన వ్యవస్థలను సీఎం చంద్రబాబునాయుడు చక్కదిద్దారని తెలిపారు. సింగపూర్ పర్యటన విజయవంతం చేసుకొని ఏపీలో పెట్టుబడులు పెట్టించేందుకు పారిశ్రామికవేత్తల ఆమోదం పొందడం జరుగుతుందన్నారు. రాష్ట్రానికి త్వరలో రూ.9.34లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందం కుదిరిందని, ఈ ఏడాదిలో రాష్ట్రంలోని నిరుద్యోగులు 10లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి లోకేశ్ బాటలు వేస్తున్నారన్నారు. వినుకొండ పట్టణానికి రూ.210కోట్లతో శాశ్వత తాగునీటి పథకం తీసుకొచ్చామని, త్వరలో పూర్తిచేయడం జరుగుతుందన్నారు. రూ.18కోట్లతో పట్టణంలో రెండు మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వినుకొండలో తాగునీటి పథకం నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వ హయాంలో నిధులు తీసుకొస్తే బొల్లా బ్రహ్మనాయుడు దానిని పూర్తిచేయకుండా పుర ప్రజలకు అన్యాయం చేశారన్నారు. అనేక అభివృద్ధి పథకాలకు నిధులు తెస్తే వాటిని పూర్తిచేయలేని అసమర్థుడు బొల్లా బ్రహ్మనాయుడు అని విమర్శించారు. వెల్లటూరులో ఆర్‌అండ్‌బీ స్థలంలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు తొలగించాలని హైకోర్టు ఉత్తర్వుల మేరకు అధికారులు చర్యలు తీసుకుంటే అధికార పార్టీ దౌర్జన్యం చేస్తుందని బొల్లా మాట్లాడటం అతని అవివేకానికి నిదర్శనమన్నారు. వైసీపీ హయాంలో ఎన్ఎస్‌పీ కాలువ కట్టపై పరిటాల రవి, ఎన్‌టీఆర్ విగ్రహాలను కోర్టు ఉత్తర్వులు అంటూ తొలగించలేదా అని ప్రశ్నించారు. బ్రహ్మనాయుడు కారుకు అడ్డం వస్తుందని సురేష్‌మహల్ రోడ్డులో నివసిస్తున్న పేదల షాపులను తొలగించారని బాధితులు కోర్టు నుంచి స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ బొల్లా దౌర్జన్యంగా షాపులు కూల్చలేదా అని ప్రశ్నించారు. 10వేల టన్నుల కందులు ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేస్తే కంది రైతులకు అన్యాయం చేసిందని మాట్లాడటం సరికాదన్నారు. గతంలో మిరప పంటకు పురుగు ఆశించి రైతులు తీవ్రంగా నష్టపోతే కనీసం వారిని ఆదుకున్నారా అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర అడిగిన రైతుపై చెప్పుతో దాడి చేసి, దుర్మార్గంగా హత్యాయత్నం కేసు బనాయించిన బ్రహ్మనాయుడు రైతుల సమస్యలపై మాట్లాడటం దయ్యాలు వేదాలు పలికినట్లు ఉందన్నారు.

హైర్ బస్సు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ వార్షికోత్సవం

వినుకొండ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో హైర్ బస్సు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ 10వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా రవాణా వ్యవస్థలో హైర్ బస్సు డ్రైవర్లు, కార్మికుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వారి సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, నాయకులు, యూనియన్ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు


ఇక్కుర్రులో డ్రోన్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట రూరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయ రంగంలో నూతన యాంత్రీకరణ పరికరాలు వినియోగించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. గురువారం నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామంలో రామన్న కిసాన్ డ్రోన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందిస్తుందని రైతులందరూ రాయితీపై అందిస్తున్న యాంత్రీకరణ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగానే ఎన్ఎఫ్ఎస్ఎం పథకంలో ఇకుర్తి గ్రామానికి చెందిన రామన్న కిసాన్ డ్రోన్ గ్రూప్‌కు 80శాతం సబ్సిడీతో డ్రోన్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ డ్రోన్ రూ.9.80లక్షలు ఖరీదు కాగా, ఇందులో 80శాతం అనగా రూ. 7.84 లక్షలు సబ్సిడీ పోతుందన్నారు. మిగిలిన 20శాతం అనగా రూ.1.96 రూపాయలు బ్యాంకుల ద్వారా రుణం మంజూరు చేసిందన్నారు. ఈ విధంగా రైతులకు అన్ని విధాలా కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. ఏడీఏ కేవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎఫ్ఎస్ఎం కింద రైతులకు 12 క్వింటాళ్ల కందులు, 10 క్వింటాల మినుములు (ఉచితంగా) నూరుశాతం సబ్సిడీపై అందించామన్నారు. కార్యక్రమంలో ఏవో శాంతి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటున్న జగన్

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు


చిలకలూరిపేట 33వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూలై 31 (ఆంధ్రజ్యోతి): దిగజారుడు రాజకీయాలతో జగన్ రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటున్నాడని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం విమర్శించారు. పట్టణంలోని 32, 33, 36, 37 వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. వార్డులన్నీ కలియతిరిగి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్ తన హయాంలో జరిగిన దోపిడీ, అవినీతిపై కూటమి ప్రభుత్వం చేస్తున్న సమగ్ర విచారణను అడ్డుకోవాలని, తన దోపిడీకి సహకరించిన ప్రతి ఒక్కరినీ కాపాడుకోవాలన్న దురుద్దేశంతోనే జగన్ వచ్చి అబద్ధాలు చెబుతున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతం కావడాన్ని తట్టుకోలేక, పరామర్శల పేరుతో జగన్ దుష్ప్రచారం చేస్తున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిని తట్టుకోలేక నెలలో రెండు మూడుసార్లు గెస్ట్‌లా రాష్ట్రానికి వచ్చి స్వార్థ రాజకీయాలు చేస్తున్నాడన్నారు. ప్రభుత్వంపై జగన్ చేస్తున్న ఆరోపణలన్నీ అసత్యాలేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రుల బృందం వారి సింగపూర్ పర్యటన ఫలప్రదమైందన్నారు. రాష్ట్రంలోని అవకాశాలు, మానవ, ప్రకృతి వనరుల లభ్యతను పారిశ్రామికవేత్తలకు, సింగపూర్ ప్రభుత్వానికి వివరించడంలో ఏపీ ప్రభుత్వం విజయవంతమైందన్నారు. ప్రజలకిచ్చిన హామీల అమల్లో చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారన్నారు. అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం అమలుతో రాష్ట్రంలో కొత్తశకం మొదలైనట్టేనని చెప్పారు. వలంటీర్ వ్యవస్థకు చట్టబద్ధత లేకుండా చేసిన జగన్ చర్యతో 2లక్షల పైచిలుకు వైసీపీ కార్యకర్తలే తీవ్రంగా నష్టపోయారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, ఇనగంటి జగదీష్, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, పంగులూరి వెంగళ రాయుడు, మున్సిపల్ డిఈ రహీం, క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.


రావిపాటి నాగేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది

ఉద్యోగ విరమణ చేసిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం

రొంపిచర్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపిచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన రావిపాటి నాగేశ్వరరావు, రమాదేవి దంపతులను గ్రామ ప్రజా ప్రతినిధులను, సచివాలయ సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు గ్రామస్థులు ఎంతగానో సహకరించారన్నారు. ఎంపీడీవో మాథ్యూబాబు మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం మెరుగుకు ఎంతో పాటుపడ్డారన్నారు. సర్పంచ్ తిప్పగుడిశ జయమ్మ, పడాల చక్రారెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో వీఆర్‌వో యువరాజ్, వెల్ఫేర్ అసిస్టెంట్ జ్యోతి, డిజిటల్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఇటీవల బదిలీ అయిన సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ టైపిస్టు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నూర్ బాషా యువజన సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీను

రొంపిచర్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విప్పర్ల గ్రామానికి చెందిన కొలికపూడి శ్రీను రాష్ట్ర నూర్ బాషా యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనట్టు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 30వ తేదీన బాపట్ల జిల్లా అద్దంకిలో జరిగిన రాష్ట్ర యువజన కార్యవర్గ ఎంపికలో తనను ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు.

స్వమిత్వతో గ్రామాల్లోని ఆస్తులకు చట్ట బద్ధత

నూజెండ్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి): స్వమిత్వ పథకం ద్వారా గ్రామాల్లోని ప్రజల ఆస్తులకు ప్రత్యేకమైన చట్టబద్ధత లభిస్తుందని ఎంపీపీ మేడం జయరామిరెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, విలేజ్ సర్వేయర్లకు స్వమిత్వ అమలుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పీ ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ కంఠాన్ని, ప్రతి ఇంటిని, ఖాళీ స్థలాలను సాంకేతిక పరిజ్ఞానంతో సర్వేచేసి హక్కులు కల్పించటం ద్వారా సులభతరంగా బ్యాంక్ నుంచి రుణాలు పొందేందుకు వారి ఆస్తికి చట్టబద్ధత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ చండీరాణి, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వమిత్వ సర్వేని వేగవంతం చేయాలి

● శావల్యాపురం ఎంపీడీవో సీతారామయ్య

శావల్యాపురం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆరు రెవెన్యూ గ్రామాల్లో నిలిచిపోయిన స్వమిత్వ సర్వేని పునఃప్రారంభించి వేగవంతం చేయాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని పిచికలపాలెం రెవెన్యూ పరిధిలో గతంలో స్వమిత్వ సర్వే పూర్తయిందని, కారుమంచి, శానంపూడి, కనమర్లపూడి, కొత్తలూరు, పోట్లూరు, వేల్పూరు రెవెన్యూ గ్రామాల్లో వెంటనే ప్రారంభించాల్సి ఉందన్నారు. పొలాల రీ సర్వే పూర్తయినందున గ్రామాల్లో ఇళ్ళు, ఇళ్ళ స్థలాలను సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. శావల్యాపురం విలేజ్ సర్వేయర్ సలీం ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు రోవర్ పరికరాన్ని ఉపయోగించి పారదర్శకంగా ఇళ్ళు, స్థలాల కొలతలు సేకరించి నమోదు చేయాలన్నారు. ఈవోపీఆర్డీ సుగుణ, ట్రైనర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ ఎక్కి రైతు నిరసన


సెల్ టవర్ ఎక్కిన కొండలు

ఈపూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఈపూరులో సెల్‌టవర్ ఎక్కి ఓ రైతు నిరసన వ్యక్తంచేసిన ఘటన గురువారం జరిగింది. గ్రామానికి చెందిన కొంగా కొండలు తన భూమిని తహసీల్దారు ఆన్‌లైన్‌లో 45సెంట్లు తగ్గించి ఇతరులకు మేలు చేసేలా చేస్తోందని నిరసన వ్యక్తం చేస్తూ పురుగుమందు డబ్బాతో బీఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి ఆందోళనకు దిగాడు. అది గమనించిన కొందరు కొండలును కిందకు దిగాలని కోరారు. తహసీల్దారు వచ్చి తన సమస్యను పరిష్కరిస్తేనే దిగుతానని భీష్మించుకుని అక్కడే ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు టవర్ వద్దకు వచ్చి కొండలును కిందకు దిగిరావాలని తహసీల్దారుతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు సాయం చేస్తామని ఎస్ఐ ఉమా మహేశ్వరరావు చెప్పడంతో కొండలు దిగివచ్చాడు. ఈ విషయమై తహసీల్దార్ నళినిని అడగగా కొండలు అనే వ్యక్తి భూ సమస్యకు సంబంధించి తనకు ఎలాంటి దరఖాస్తు చేసుకోలేదన్నారు. అయితే ఈపూరునుంచి ముప్పాళ్ళ వెళ్ళే రోడ్డులో ఆటవీ భూములకు ఆనుకొని కొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నారని వాటి వివరాలు ఇవ్వాలని అడిగారన్నారు. ఆ భూములు అటవీ శాఖవా? లేక రెవెన్యూకు చెందినవా విచారణ చేయాల్సి ఉందన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

● డాక్టర్ భరద్వాజ


యడ్లపాడు చవిటి చెరువులో గంబూసియా చేపపిల్లలను వదిలిపెడుతున్న ఆరోగ్య సిబ్బంది

యడ్లపాడు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ భరద్వాజ అన్నారు. మలేరియా వ్యాధి నివారణలో భాగంగా మండలంలోని మైదవోలు, జగ్గాపురం, యడ్లపాడు గ్రామాల పరిధిలోని బావులు, చెరువులు, నీటి కుంటలలో గంబూసియా చేప పిల్లలను గురువారం వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగీ వంటి వ్యాధుల వ్యాప్తిని తగ్గించడంలో గంబూసియా చేపలు సహాయపడతాయన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో పున్నారావు, సూపర్‌వైజర్ రాజశేఖర్, ఏఎన్ఎం రిజ్వానాబాషాలు ఉన్నారు.

మహిళా హోంగార్డుకు ఆత్మీయ వీడ్కోలు

నరసరావుపేట లీగల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట మొదటి పట్టణ పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా సేవలందించి గురువారం ఉద్యోగ విరమణ పొందిన మంగమ్మకు జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యకార్యక్రమంలో అడ్మిన్ ఏఎస్పీ సంతోష్, ఏఆర్ ఏఎస్పీ సత్తిరాజు, వెల్ఫేర్ ఆర్ఐ గోపీనాథ్, డీసీఆర్బీ సీఐ శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా పోలీస్ యూనియన్ అధ్యక్షుడు మాణిక్యాలరావు, డీసీఆర్‌బీ సిబ్బంది మంగమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


వెల్లటూరు వద్ద దొండపాడు మేజరుకు పూజలు చేసి సాగు నీరు విడుదల చేస్తున్న సాగు నీటి సంఘం అధ్యక్షుడు గుర్రం నరసింహారావు

దొండపాడు మేజరుకు నీరు విడుదల

బొల్లాపల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఎన్నో సంవత్సరాల తరువాత జూలైలోనే సాగర్ కాలువలకు నీరు వదలటం నాగార్జున సాగర్ కుడి కాలువ దొండపాడు మేజరు ద్వారా పేరూరుపాడు పంట పొలాలకు సాగు నీటి సంఘం అధ్యక్షుడు గుర్రం నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం సాగు నీటిని విడుదల చేశారు. ముందుగా వెల్లటూరు సమీపంలోని ఎన్ఎస్‌పీ మెయిన్ కెనాల్ వద్ద పూజలు చేసి దొండపాడుకు వెళ్ళే మేజరుకు సాగునీరు విడుదల చేశారు. 18సంవత్సరాల తరువాత తొలిసారిగా జూలై నెలలో సాగు నీరు విడుదల చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ యలమంద, గంగినేని రమణయ్య, రాచపల్లి ఏడుకొండలు, ముత్తినేని శ్రీనివాసరావు, బోడపూడి లక్ష్మీనారాయణ, మేకల యలమంద, కాట్ల రవి, మందగాని శ్రీను, షేక్ మస్తాన్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆకతాయిలపై పోలీసుల ఉక్కుపాదం

చిలకలూరిపేట, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతున్న వారిపైన, ఆకతాయిలపైన పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. పలు ప్రధాన సెంటర్లో ప్రతిరోజూ ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా స్థానిక నరసరావుపేట సెంటర్లో నిత్యం ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. ముగ్గురు ఎక్కి వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై అపరాధ రుసుం విధిస్తున్నారు. మైనర్లు వాహనాలు నడుపుతుంటే కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఇది ఇలా ఉండగా గాంధీపేట, సుబ్బయ్యతోట తదితర ప్రదేశాలలో ఆడపిల్లలను ఇబ్బంది పెడుతున్న ఆకతాయిలను గుర్తించి టౌన్ స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

అంకిత భావంతో పనిచేసే వారికి గుర్తింపు

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

నాదెండ్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి): అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ ఉద్యో విరమణ చేసిన ఆగిరాల పద్మావతి అభినందన సభలో గురువారం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్, ఎన్‌జీవో సంఘం అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు ఐ కృష్ణానాయక్, సొసైటీ అధ్యక్షుడు పెంట్యాల శేషయ్య, కెల్లంపల్లి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

జూడో అసోసియేషన్ ఏర్పాటు శుభపరిణామం

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, జూలై 31: పల్నాడు ముఖద్వారం జిల్లా కేంద్రం నరసరావుపేటలో జూడో అసోసియేషన్ ఏర్పాటు శుభపరిణామం అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. గురువారం నరసరావుపేట పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పల్నాడు జూడో అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక, జనరల్ బాడీ సమావేశం జరిగింది. అధ్యక్షుడిగా పసుపులేటి వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా కొప్పుల పార్వతి, జనరల్ సెక్రటరీగా కే నరసింహరావు, జేయింట్ సెక్రటరీగా బీ బాలమురళీకృష్ణ, కోశాధికారిగా కే రాజగోపాల్, ఈసీ సభ్యులుగా బీ మల్లికార్జున్, పీ రామకృష్ణ, ఆర్ గోపి నాయక్, రాజు, ఎస్ శివ, ఈ రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సబ్ జూనియర్ చాంపియన్‌షిప్ పెదపరిమిలో బాల బాలికలకు ఆగస్టు 9, 10 తేదీలలో జరుగుతుందని నూతనంగా ఎన్నికైన జూడో అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు చెప్పారు. ఇక్కడ విజేతలుగా నిలచిన వారు చండీఘర్‌లో జరిగే నేషనల్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటారన్నారు.